# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

CELEBRATING 11TH YEAR ANNIVERSARY

ప్రకటన కర్తలకు,పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి 11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

సంపుటి : 9 సంచిక : 89 పేజీలు :8 | సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) | ప్రచురణ : కాకినాడ | శుక్రవారం 5 డిసెంబర్ 2025 | వెల : 1/-రూ ॥

VOLUME :9 ISSUE : 89 PAGES :8 | EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) | PUBLISHED : KAKINADA | FRI 5 DECEMBER 2025 | PRICE : 1/- RS

Simultaneously Published form Kakinada,Ongole,Visakhapatnam,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur


# రైతుల పరిస్థితి చూస్తుంటే ‘సేవ్ ఏపీ’ అనాల్సి వస్తోంది

- రాష్ట్రంలో రైతుల పరిస్థితి అత్యంత దయనీయంగా ఉందన్న జగన్
- చంద్రబాబు ప్రభుత్వం ఉచిత పంటల బీమాను నీరుగార్చిందని విమర్శ
- ఇన్‌పుట్ సబ్సిడీ బకాయిలు, గిట్టుబాటు ధరపై స్పష్టత లేదని మండిపాటు



పెన్ పవర్ డెస్క్:రాష్ట్రంలో రైతుల పరిస్థితిని చూస్తుంటే ‘సేవ్ ఆంధ్రప్రదేశ్’ అనాల్సిన దుస్థితి నెలకొందని వైసీపీ అధినేత జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు ప్రభుత్వ పాలనలో రైతుల జీవితాలు ఛిన్నాభిన్నమయ్యాయని, పండుగలా ఉండాల్సిన వ్యవసాయం దండగలా మారిందని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఈరోజు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన ప్రభుత్వ విధానాలను తూర్పారబట్టారు.రైతు సంతోషంగా ఉంటేనే రాజ్యం సంతోషంగా ఉంటుందని జగన్ అన్నారు. తమ ప్రభుత్వ హయాంలో రైతులకు ఉచిత పంటల బీమాను ఒక హక్కుగా అందించామని, దీని కింద రూ.7,800 కోట్లు చెల్లించామని గుర్తుచేశారు. కానీ, ప్రస్తుత ప్రభుత్వం ఉచిత పంటల బీమాకు ఉరి వేసిందని ఆరోపించారు. రాష్ట్రంలో 84 లక్షల మంది రైతులుంటే కేవలం 19 లక్షల మందికి మాత్రమే బీమా సౌకర్యం కల్పించారని పేర్కొన్నారు. రూ.1,100 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీ బకాయిలు పేరుకుపోయాయని, వాటిని ఎప్పుడు చెల్లిస్తారో ప్రభుత్వం చెప్పడం లేదని ప్రశ్నించారు.

ఎన్నికల ముందు పెట్టుబడి సాయం కింద ఏటా రూ. 20,000 ఇస్తామని హామీ ఇచ్చి, రెండేళ్లలో రూ. 40,000కు బదులుగా కేవలం రూ. 10,000 మాత్రమే ఇచ్చారని జగన్ దుయ్యబట్టారు. రాష్ట్రంలో ఏ పంటకూ గిట్టుబాటు ధర లభించడం లేదని, దళారులు రైతులను దోచుకుంటున్నా ప్రభుత్వం చోద్యం చూస్తోందని మండిపడ్డారు. మొంథా తుపాను విషయంలో ప్రభుత్వం హడావుడి చేసిందని, ఊకదంపుడు ఉపన్యాసాలు తప్ప రైతులకు చేసిందేమీ లేదని విమర్శించారు. ప్రజలకు వాస్తవాలు తెలియాలనే ఉద్దేశంతోనే ఈ విషయాలు వెల్లడిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు.

## త్వరలో టోల్‌ప్లాజాల వద్ద ఒక్క క్షణం ఆగకుండా సరికొత్త వ్యవస్థ



- లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సమయంలో వెల్లడించిన గడ్కరీ
- ఇప్పటికే 10 ప్రాంతాల్లో అమలు చేస్తున్నామన్న గడ్కరీ
- టోల్‌ప్లాజా వద్ద ఆగకుండా సరికొత్త ఎలక్ట్రానిక్ వ్యవస్థ

పెన్ పవర్ డెస్క్:టోల్‌ప్లాజాల వద్ద వాహనాలు ఒక్క క్షణం కూడా ఆగకుండా ఉండేందుకు వీలుగా సరికొత్త ఎలక్ట్రానిక్ వ్యవస్థను మరికొద్ది నెలల్లో అందుబాటులోకి తీసుకురానున్నట్లు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు.

వివరాలు 2లో..

## వర్షించని మేఘం, శ్రమించని మేధావి...



### ఉన్నా ఒకటే, లేకపోయినా ఒకటే

- చిత్తూరు జిల్లాలో పవన్ కల్యాణ్ పర్యటన
- జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేకంగా సమావేశం
- రాష్ట్రాభివృద్ధికి కూటమి నాయకుల ఐక్యతే మూలం అని ఉద్ఘాటన
- ఇదే స్ఫూర్తి మరో 15 ఏళ్లు కొనసాగాలని ఆకాంక్ష

పెన్ పవర్ డెస్క్:కూటమిలోని మూడు పార్టీల నాయకుల ఐక్యతే రాష్ట్ర ప్రగతికి మూలమని, ఇదే స్ఫూర్తి మరో 15 ఏళ్ల పాటు కొనసాగితేనే సుస్థిర అభివృద్ధి సాధ్యమవుతుందని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో పూర్తిగా దిగజారిన వ్యవస్థలను తిరిగి నిలబెట్టేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. నాయకుల మధ్య చిన్న చిన్న కమ్యూనికేషన్ గ్యాప్‌లు ఉంటే కూర్చుని మాట్లాడుకుని పరిష్కరించుకోవాలని,

వివరాలు 2లో..

## కేంద్రంపై రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు..

### పుతిన్ పర్యటనకు ముందు కలకలం



- విదేశీ ప్రతినిధులతో ప్రతిపక్ష నేత భేటీని కేంద్రం అడ్డుకుంటోందంటూ ఆరోపణ
- ప్రభుత్వం అభద్రతాభావంతో ఇలా వ్యవహరిస్తోందన్న రాహుల్ గాంధీ
- గత ప్రభుత్వాల హయాంలో ఈ సంప్రదాయం ఉండేదని వెల్లడి
- రష్యా అధ్యక్షుడు పుతిన్ పర్యటనకు ముందు రాహుల్ కీలక వ్యాఖ్యలు

వివరాలు 2లో..

## సౌదీ నుంచి హైదరాబాద్ వస్తున్న ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు

- అహ్మదాబాద్‌లోని విమానాశ్రయంలో అత్యవసర ల్యాండింగ్
- 180 మంది ప్రయాణికులు, ఆరుగురు సిబ్బందితో సురక్షితంగా ల్యాండింగ్ అయిన విమానం
- తనిఖీల్లో ఏమీ లేదని తేలిన వైనం

పెన్ పవర్ డెస్క్:సౌదీ అరేబియా నుంచి హైదరాబాద్‌కు వస్తున్న ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు రావడంతో, దానిని అహ్మదాబాద్ విమానాశ్ర యంలో అత్యవసరంగా ల్యాండింగ్ చేశారు. 180 మంది ప్రయాణికులు, ఆరుగురు సిబ్బందితో కూడిన 6ఈ58 విమానం




వివరాలు 2లో..

## అబద్ధాలకు అంబాసిడర్ జగన్ రెడ్డి



- మాజీ సీఎం జగన్‌పై మంత్రి అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో విమర్శలు
- జగన్ ఐదేళ్ల పాలనలో రైతులను మోసం చేశారని ఆరోపణ
- తాము అధికారంలోకి వచ్చాకే ధాన్యం బకాయిలు, పరిహారం చెల్లించామన్న అచ్చెన్న
- రైతు సంక్షేమంపై బహిరంగ చర్చకు రావాలని జగన్‌కు సవాల్

పెన్ పవర్ డెస్క్:మాజీ ముఖ్యమంత్రి జగన్ పై రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. జగన్‌ను ‘అబద్ధాల అంబాసిడర్’ అని అభివర్ణించిన ఆయన, రైతు సంక్షేమంపై బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. జగన్ ప్రభుత్వంపై చేస్తున్న నీచ ఆరోపణలు, ఆయన ఐదేళ్ల అబద్ధపు పాలనపై ఆయనే బురద చల్లుకున్నట్లు ఉందని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు స్పందిస్తూ, “జగన్ ఐదేళ్ల మోసపూరిత పాలనలో రైతులకు తీవ్ర అన్యాయం జరిగింది. రూ. 1,674 కోట్ల ధాన్యం

వివరాలు 2లో..

## తిరుపతి కేంద్రంగా ‘బాలాజీ రైల్వే డివిజన్’... కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ కు టీడీపీ ఎంపీల వినతి

- కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కలిసిన టీడీపీ ఎంపీలు
- రాయలసీమ అభివృద్ధి, మెరుగైన రైలు సేవల కోసం వినతి
- తిరుపతి స్టేషన్ ఏడాదికి రూ.250 కోట్ల ఆదాయం తెస్తోందని వెల్లడి



పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్‌లోని రాయలసీమ ప్రాంత సమగ్రాభివృద్ధి లక్ష్యంగా తిరుపతి కేంద్రంగా ‘బాలాజీ రైల్వే డివిజన్’ ఏర్పాటు చేయాలని తెలుగుదేశం పార్టీ ఎంపీలు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. గురువారం నాడు టీడీపీ ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు నేతృత్వంలోని బృందం కేంద్ర రైల్వే శాఖ మంత్రి

వివరాలు 2లో..


శ్రద్ధాంజలి



కీ॥శే॥ శ్రీ పరిటాల మాధవరావు గారు

మరణం : 21-11-2025

మా అందరికి ప్రేమా ఆప్యాయతలను పంచి, మా అభివృద్ధికి అహర్నిశలు శ్రమించిన మా ఇంటి దైవం అకాల మరణానికి చింతిస్తూ.... వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తూ.... అశ్రునయనాలతో....

ఇట్లు :
కుటుంబసభ్యులు

పెద్దకర్మ : తేది : 06-12-2025 శనివారం
కందుకూరు సింహాద్రి నగర్‌లోని మా స్వగృహమునందు జరుగును.

## ఎడిటర్ వ్యూ

# నాయుడు గారి "ల్యాండ్ బ్యాంక్" వెనక ఉన్నదెవరు?

చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన తర్వాత ఒకలా, రాకపోతే మరోలా ఉంటారన్నది అందరూ చెప్పే మాట. ప్రస్తుతం రాజధాని అమరావతి విషయంలో చంద్రబాబు నాయుడు తీసుకుంటున్న నిర్ణయాల వెనక అదృశ్య శక్తి ఏదో ఉందని అంటున్నారు. చంద్రబాబు నాయుడు ఇప్పటి నుంచి కాదు.. సహజంగానే 1995 నుంచి ఆయన ప్రభుత్వ రంగ సంస్థలకు వ్యతిరేకం. ప్రయివేటు సంస్థలతోనే వేగంగా అభివృద్ధి సాధ్యమవుతుందని నమ్ముతారు. అందుకే ఆయన అధికారంలోకి రాగానే నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అనేక ప్రభుత్వ రంగ సంస్థలను మూసివేశారన్నది మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు లాంటి వారు చెబుతున్న మాట. అందులో కొంత నిజమున్నా.. చంద్రబాబు ఆలోచనలు కూడా ఒకరకంగా కరెక్టేనని అనేవారు కూడా అనేక మంది ఉన్నారు.

**అభివృద్ధి చెందిన తర్వాత...**

ప్రభుత్వ రంగంలో ఉండేవారు కష్టించి పనిచేయరని, అదే ప్రయివేటు రంగంలో అయితే ఎక్కువ కష్టపడటమే కాకుండా సంపద సృష్టిలో వారు వేగంగా స్పందిస్తారని భావిస్తారు. అందులో ఏ మాత్రం తప్పులేదు. అయితే రాజధాని అమరావతి విషయంలోనూ చంద్రబాబు దూర దృష్టితోనే భూములను తీసుకుంటున్నారంటున్నారు. ఎందుకంటే.. తొలినాళ్లలో భూములు తీసుకోకపోతే రాజధాని అమరావతి అభివృద్ధి చెందిన తర్వాత అక్కడ భూముల ధరలకు రెక్కలు వస్తాయి. అప్పుడు రైతులు కూడా ఇచ్చేందుకు అంగీకరించరు. అందుకే ముందుగానే అవసరానికి మించి ఎక్కువ కొనుగోలు చేసి ప్రభుత్వం వద్ద ఉంచుకుంటే అది అభివృద్ధికి దోహదపడుతుందని భావిస్తున్నారు. తన ఆలోచన పవన్ కల్యాణ్ ముందు ఉంచబట్టే ఆయన కూడా ఈ ప్రతిపాదనకు అంగీకరించారంటున్నారు.

**వరసగా భూసమీకరణలు...**

అందులో భాగంగానే తొలి దశలో 34 వేల ఎకరాలు రైతుల నుంచి సేకరించినా.. రెండో దశలో 16,666 ఎకరాలు తీసుకుంటున్నా.. మూడు.. నాలుగు ఇలా అనేక దశల్లో భూసేకరణ ఉంటుందన్నది ప్రభుత్వ వర్గాల అంచనా. రాజధాని అమరావతిలో నిర్మాణాలు పూర్తి కావడానికి ఇంకా మూడేళ్ల సమయం ఉంది. ఈ మేడేళ్లలో ఇంకొన్ని వేల ఎకరాలను సేకరించి ప్రభుత్వం వద్ద ఉంచుకుంటే భవిష్యత్ ల్యాండ్ బ్యాంక్ గా ఉపయోగపడుతుందని చంద్రబాబు అంచనా వేస్తున్నట్లు అధికారులే చెబుతున్నారు. అయితే అభివృద్ధి ఎక్కడ? అని ప్రశ్నిస్తున్న వారికి ఇప్పుడు సమాధానం చెప్పాల్సిన పనిలేదని, తన పని తాను చేసుకుపోయే పనిలోనే చంద్రబాబు ఉన్నారు. రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకునే భూసమీకరణ అని చెబుతున్నారు. మొత్తం మీద చంద్రబాబు ఆలోచన కరెక్టే అయినా వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ప్రజాప్రతినిధులు విఫమయ్యారనే వారు కూడా ఉన్నారు.

# వర్షించని మేఘం, శ్రమించని మేధావి... ఉన్నా ఒకటే, లేకపోయినా ఒకటే

క్షేత్రస్థాయిలో ప్రజల గొంతుకగా మారాలని ఆయన పిలుపునిచ్చారు. గురువారం చిత్తూరు రెడ్డిగుంట వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన డివిజనల్ డెవలప్‌మెంట్ కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు.

ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, "వర్షించని మేఘం, శ్రమించని మేధావి ఉన్నా ఒకటే, లేకపోయినా ఒకటే. అలాగే, కూటమి ప్రభుత్వానికి ఇంతటి ప్రజాబలం ఉండి, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా వ్యవస్థల్లో మార్పులు తేలేకపోతే మన పదవులన్నీ నిష్ప్రయోజనమే" అని అన్నారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల్లో సమూల మార్పుల కోసమే రాష్ట్రవ్యాప్తంగా 77 డివిజనల్ డెవలప్‌మెంట్ కార్యాలయాలు ప్రారంభించామని వివరించారు. ఏళ్ల తరబడి ప్రమోషన్లకు నోచుకోని 10 వేల మంది పంచాయతీరాజ్ శాఖ ఉద్యోగులకు పదోన్నతులు కల్పించామని గుర్తుచేశారు. "ఒక ప్రభుత్వ ఉద్యోగి కొడుకుగా నాకు పదోన్నతి విలువ తెలుసు. అందుకే ఎలాంటి పైరవీలకు తావు లేకుండా, కేవలం అర్హత ఆధారంగానే ఉద్యోగులకు పదోన్నతులు ఇచ్చాం" అని ఆయన స్పష్టం చేశారు.

**మన ఐక్యతే రాష్ట్రానికి బలం**

కూటమిలోని మూడు పార్టీలకు విభిన్న భావజాలాలు ఉన్నప్పటికీ... రాష్ట్రం బాగుండాలి– అరాచకాలు ఉండకూడదు అనే ఉమ్మడి లక్ష్యంతో అందరం ఒక గొడుగు కిందకు చేరామని పవన్ అన్నారు. "మన మధ్య చిన్న చిన్న మనస్పర్థలు, కమ్యూనికేషన్ గ్యాప్‌లు సహజం. కూర్చుని మాట్లాడుకుంటే అన్నీ పరిష్కారమవుతాయి. చిన్నగా మొదలైన మన కూటమి, ఈరోజు కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వంలో బలమైన శక్తిగా నిలిచింది. మన ఐక్యత వల్లే నామినేటెడ్ పదవులు ఇవ్వగలుగుతున్నాం. ఇదే ఐక్యతతో మరో 15 ఏళ్లు శ్రమిస్తే రాష్ట్రానికి సుస్థిరమైన అభివృద్ధి సాధ్యమవుతుంది" అని ఆయన పేర్కొన్నారు.

**పదవి బాధ్యత, అలంకారం కాదు**

గత ప్రభుత్వ పాలనను ప్రస్తావిస్తూ, "శేషాచలం అడవులను అడ్డగోలుగా దోచేశారు. ఇప్పటివరకు దొరికింది కేవలం 10 శాతం సంపదే. దాని విలువే వేల కోట్లు ఉంటే, ఇక దొరకని సంపద విలువ ఎంత ఉంటుందో ఊహించుకోవచ్చు. ఇలాంటి అవినీతిని అరికట్టి, బలహీనుల గొంతుకగా మనం నిలవాలి" అని పిలుపునిచ్చారు. నాలుగుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబునే ఒక నియోజకవర్గంలో అడుగుపెట్టనివ్వబోమని గత పాలకులు బెదిరించారని, పంచాయతీ ఎన్నికల్లో ప్రజలను భయపెట్టి ఏకగ్రీవాలు చేయాలని చూశారని విమర్శించారు. అలాంటి పరిస్థితుల్లోనూ జనసేన కార్యకర్తలు ప్రాణాలకు తెగించి నిలబడ్డారని అభినందించారు. "సమాజంలో కోల్పోయిన ధైర్యాన్ని నింపడమే జనసేన లక్ష్యం. కష్టపడిన ప్రతి కార్యకర్తను గుర్తుపెట్టుకుని గౌరవిస్తాం. గ్రామ స్థాయి నుంచి లోక్‌సభ నియోజకవర్గం వరకు ఐదుగురు సభ్యులతో కమిటీలు ఏర్పాటు చేస్తాం" అని హామీ ఇచ్చారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ 'స్వచ్ఛరథాల'ను పరిశీలించారు. తిరుచానూరు, కరకంబాడి పంచాయతీల నుంచి తెప్పించిన ఈ వాహనాల ద్వారా ప్రజలకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు గురజాల జగన్మోహన్, అరణి శ్రీనివాసులు, కె. మురళీమోహన్, అరవ శ్రీధర్, ఏపీ హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ పసుపులేటి హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సౌదీ నుంచి హైదరాబాద్ వస్తున్న ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు

- మొదటి పేజీ తరువాయి

మధ్యాహ్నం 12:30 గంటల ప్రాంతంలో అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయంలో సురక్షితంగా ల్యాండ్ అయింది. విమానం గాల్లో ఉండగానే ఇండిగోకు ఈ–మెయిల్ ద్వారా బాంబు బెదిరింపు వచ్చింది. అహ్మదాబాద్ సమీప విమానాశ్రయం కావడంతో, ముందు జాగ్రత్త చర్యగా అధికారులు విమానాన్ని అక్కడికి మళ్లించారు. ల్యాండింగ్ అనంతరం
సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సీఐఎస్ఎఫ్) సిబ్బంది, స్థానిక పోలీసులు, బాంబు డిస్పోజల్ స్క్వాడ్‌తో కలిసి విమానాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అయితే, ఎటువంటి అనుమానాస్పద వస్తువులు లభించలేదు.

# కేంద్రంపై రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు..

కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు చేశారు. విదేశీ ప్రతినిధులు భారత్‌కు వచ్చినప్పుడు ప్రతిపక్ష నేతతో సమావేశం కాకుండా కేంద్రం అడ్డుకుంటోందని ఆయన విమర్శించారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ దేశ పర్యటనకు కొన్ని గంటల ముందు ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. పార్లమెంట్ వెలుపల మీడియాతో మాట్లాడిన రాహుల్, గతంలో విదేశీ ప్రతినిధులు దేశానికి వస్తే ప్రతిపక్ష నాయకుడితో సమావేశమవడం ఒక సంప్రదాయంగా ఉండేదని గుర్తుచేశారు. వాజ్‌పేయి, మన్మోహన్ సింగ్ ప్రభుత్వాల హయాంలోనూ ఈ పద్ధతి కొనసాగిందని తెలిపారు. అయితే, ప్రస్తుత ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే ఈ సంప్రదాయాన్ని పక్కనపెట్టిందని ఆరోపించారు. "విదేశీ ప్రతినిధులతో మమ్మల్ని కలవకుండా ప్రభుత్వం అడ్డుకుంటోంది. ప్రతిపక్ష నేతతో మాట్లాడొద్దని వారికి సూచిస్తోంది. ప్రభుత్వం తన అభద్రతాభావం కారణంగానే ఇలా చేస్తోంది" అని రాహుల్ పేర్కొన్నారు. ఈ దేశానికి కేవలం ప్రభుత్వమే కాదని, ప్రతిపక్షం కూడా ప్రజల గొంతుక అని ఆయన అన్నారు. జాతీయ అంశాలపై ప్రతిపక్షాల అభిప్రాయాలకు కూడా విలువ ఇవ్వాలని సూచించారు. ప్రధాని మోదీ, విదేశాంగ శాఖ దీనికి అనుమతించడం లేదని ఆయన స్పష్టం చేశారు. రష్యా అధ్యక్షుడు పుతిన్ ఇవాళ సాయంత్రం భారత్‌కు రానున్నారు. ఆయనకు ప్రధాని మోదీ విందు ఇవ్వనున్నారు. శుక్రవారం ఇరు దేశాల మధ్య అధికారిక సమావేశం జరగనుంది. ఈ కీలక పర్యటనకు ముందు రాహుల్ చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.

# అబద్ధాలకు అంబాసిడర్ జగన్ రెడ్డి

- మొదటి పేజీ తరువాయి

బకాయిలు పెట్టి రైతుల హక్కులను తాకట్టు పెట్టారు. కష్టకాలంలో ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వలేదు. ఆయన హయాంలో ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు పరిహారం చెల్లించడంలో కూడా విఫలమయ్యారు" అని ఆరోపించారు.

తమ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పెండింగ్‌లో ఉన్న బకాయిలను చెల్లించిందని అచ్చెన్నాయుడు తెలిపారు. "మేము అధికారంలోకి రాగానే ధాన్యం బకాయిలను, రైతు ఆత్మహత్యల పరిహారాన్ని వెంటనే చెల్లించి బాధిత కుటుంబాలకు భరోసా ఇచ్చాం. కేవలం 18 నెలల్లోనే మద్దతు ధరల కోసం రైతుల కోసం రూ. 800 కోట్లు ఖర్చు చేసి అండగా నిలిచాం. రైతును రాజుగా చేసింది ఎవరో ప్రజలకు స్పష్టంగా తెలుసు" అని వివరించారు.

జగన్ అబద్ధాలు, తమ ప్రభుత్వ వాస్తవాలపై బహిరంగ చర్చకు తాను సిద్ధంగా ఉన్నానని, దమ్ముంటే రావాలని జగన్‌కు అచ్చెన్న సవాల్ విసిరారు.

# తిరుపతి కేంద్రంగా 'బాలాజీ రైల్వే డివిజన్'... కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ కు టీడీపీ ఎంపీల వినతి

- మొదటి పేజీ తరువాయి

అశ్విని వైష్ణవ్‌ను కలిసి ఈ మేరకు ఒక సవివరమైన వినతి పత్రాన్ని అందజేసింది. ఈ సందర్భంగా ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు స్పందిస్తూ... రాయలసీమ ప్రాంతంలో 300 కిలోమీటర్ల పరిధిలో ఒక్క రైల్వే డివిజన్ కూడా లేదని మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్టు వెల్లడించారు. తిరుపతి స్టేషన్ ఏటా సుమారు రూ. 250 కోట్ల ఆదాయం ఆర్జిస్తూ, దేశంలోనే అత్యధిక ఆదాయం గల స్టేషన్లలో ఒకటిగా ఉందని గుర్తుచేశామని తెలిపారు. ఈ నేపథ్యంలో, రాయలసీమలో సమగ్రాభివృద్ధి, సమర్థవంతమైన రైలు సేవలు అందించడానికి ఈ కొత్త డివిజన్ ఏర్పాటు చాలా అవసరమని తమ విజ్ఞాపనలో పేర్కొన్నట్టు వివరించారు. ప్రతిపాదిత బాలాజీ రైల్వే డివిజన్ 1,550 కిలోమీటర్లకు పైగా రైలు మార్గాన్ని కవర్ చేస్తుందని ఎంపీ వివరించారు. ఈ డివిజన్ ఏర్పడితే చెన్నై, బెంగళూరు, విజయవాడ వంటి ప్రధాన నగరాలతో పాటు కృష్ణపట్నం పోర్టుకు కనెక్టివిటీ గణనీయంగా మెరుగుపడుతుందని తెలిపారు. తిరుపతి%–%ఒంగోలు, పాకాల%–%ధర్మవరం, రేణిగుంట%–%యర్రగుంట్ల, నంద్యాల, నడికుడి, కృష్ణపట్నం వంటి ప్రధాన మార్గాలతో పాటు, ప్రతిపాదిత కడప%–%బెంగళూరు లైన్ కూడా ఈ డివిజన్ పరిధిలోకి వస్తాయని తమ వినతిపత్రంలో పేర్కొన్నట్లు ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు తెలిపారు.

# త్వరలో టోల్‌ప్లాజాల వద్ద ఒక్క క్షణం ఆగకుండా సరికొత్త వ్యవస్థ

- మొదటి పేజీ తరువాయి

ఈ వ్యవస్థను ఇప్పటికే 10 ప్రాంతాల్లో అమలు చేస్తున్నామని, ఒక సంవత్సరం లోపు దేశవ్యాప్తంగా విస్తరిస్తామని ఆయన అన్నారు. గురువారం లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సమయంలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. ప్రస్తుత విధానానికి స్వస్తి పలికి, ఏడాదిలో దేశవ్యాప్తంగా కొత్త విధానం అమల్లోకి రానుందని ఆయన స్పష్టం చేశారు. "ప్రస్తుత టోల్ వసూలులో ఉన్న విధానానికి బదులుగా కొత్త ఎలక్ట్రానిక్ విధానం అమలులోకి రానుంది. ఈ విధానం అమల్లోకి వచ్చిన తర్వాత టోల్‌ప్లాజాల వద్ద ఎవరూ మిమ్మల్ని ఆపరు. దేశవ్యాప్తంగా దీనిని త్వరలో అమలు చేస్తాం" అని గడ్కరీ పేర్కొన్నారు. ప్రస్తుతం దేశంలో రూ. 10 లక్షల కోట్ల విలువైన 4,500 హైవే ప్రాజెక్టు పనులు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్పీసీఐ) ఇటీవల విడుదల చేసిన ప్రకటన ప్రకారం, టోల్‌ప్లాజాల వద్ద ఫీజు వసూలు చేసేందుకు నేషనల్ ఎలక్ట్రానిక్ టోల్ కలెక్షన్ కార్యక్రమాన్ని ఎన్పీసీఐ తీసుకువచ్చింది. ఇది ఫాస్టాగ్ ద్వారానే పని చేస్తుంది. టోల్‌ప్లాజా మీదుగా వాహనం వెళ్లినప్పుడు ఆపాల్సిన అవసరం లేకుండానే యూజర్ బ్యాంకు ఖాతా నుంచి ఫీజు ఆటోమేటిక్‌గా కట్ అవుతుంది.

# అల్లు అర్జున్ రూ.2 కోట్లు డిపాజిట్ చేశారు: పుష్ప-2 తొక్కిసలాట ఘటనపై దిల్ రాజు

పుష్ప–2 విడుదల సమయంలో గతేడాది సంధ్య థియేటర్‌లో జరిగిన తొక్కిసలాట దుర్ఘటనలో హైదరాబాద్‌కు చెందిన భాస్కర్ భార్య రేవతి మృతి చెందగా, వారి కుమారుడు శ్రీతేజ్ తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందాడు. ఈ విషాద ఘటన జరిగి ఏడాది పూర్తయిన సందర్భంగా భాస్కర్ కుటుంబానికి అందుతున్న సహాయం, శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితి గురించి తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ దిల్ రాజు వివరించారు. దిల్ రాజు, భాస్కర్ మరియు ఆయన సోదరుడితో కలిసి మాట్లాడారు. సంధ్య థియేటర్ వద్ద జరిగిన ప్రమాదంలో శ్రీతేజ్ గాయపడి ఆసుపత్రిలో చేరాడని, ప్రస్తుతం కోలుకుంటున్నాడని ఆయన తెలిపారు. బాధిత కుటుంబాన్ని ఆదుకోవడానికి అల్లు అర్జున్ ముందుకు వచ్చి రూ. 2 కోట్లు డిపాజిట్ చేశారని చెప్పారు. దానిపై వచ్చే వడ్డీలో నెలకు రూ. 75 వేలు భాస్కర్ కుటుంబ ఖర్చులకు, శ్రీతేజ్ ఆసుపత్రి బిల్లులకు వినియోగిస్తున్నామని వెల్లడించారు. మిగిలిన మొత్తాన్ని అసలులో కలిపి, ఆపై వచ్చే వడ్డీని ఏటా పెంచి అందించేలా ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం శ్రీతేజ్ కోలుకుంటున్నాడని, ఆసుపత్రి ఖర్చుల కోసం అల్లు అర్జున్, అల్లు అరవింద్ ఇప్పటికే రూ. 75 లక్షలు చెల్లించారని ఆయన తెలిపారు. ఇప్పుడు భాస్కర్ అదనపు సహాయం కోరుతున్నారని, ఈ విషయాన్ని అల్లు అర్జున్ దృష్టికి తీసుకువెళతానని దిల్ రాజు అన్నారు. శ్రీతేజ్‌కు అవసరమైతే ఏడాది పాటు రిహాబిలిటేషన్ సదుపాయం అందించడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన చెప్పారు. ప్రమాదం జరిగినప్పటి నుంచి అల్లు అర్జున్, బన్నీ వాసుల సహకారం తమకు అందుతోందని శ్రీతేజ్ తండ్రి భాస్కర్ తెలిపారు. పరిస్థితులను ఎప్పటికప్పుడు చక్కదిద్దుతున్నారని, అయినప్పటికీ ఇప్పుడు అదనపు సహాయం అవసరమైందని ఆయన అన్నారు. శ్రీతేజ్‌కు ఆరు నెలల పాటు రిహాబిలిటేషన్ కొనసాగించాల్సి ఉందని ఆయన చెప్పారు. ఈ విషయాన్ని దిల్ రాజు దృష్టికి తీసుకువెళ్లగా, ఆయన అల్లు అర్జున్‌తో మాట్లాడారని భాస్కర్ తెలిపారు.

# తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్'కు బాలీవుడ్ గ్లామర్

**తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు హాజరుకానున్న సల్మాన్, అజయ్ దేవగన్**

**హైదరాబాద్‌లో భారీ ఫిల్మ్ స్టూడియోల ఏర్పాటుకు ప్రణాళికలు**

**భారత్ ఫ్యూచర్ సిటీలో వరల్డ్ క్లాస్ స్టూడియో నిర్మించనున్న సల్మాన్**

**ఫిల్మ్ సిటీ కోసం తెలంగాణ ప్రభుత్వంతో అజయ్ దేవగణ్ ఒప్పందం**

**డిసెంబర్ 8, 9 తేదీల్లో జరగనున్న తెలంగాణ రైజింగ్ సదస్సు**



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్'కు బాలీవుడ్ తారల మెరుపులు తోడవనున్నాయి. డిసెంబర్ 8, 9 తేదీల్లో హైదరాబాద్ వేదికగా జరిగే ఈ సదస్సుకు ప్రముఖ నటులు సల్మాన్ ఖాన్, అజయ్ దేవగణ్ హాజరుకానున్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు వీరిద్దరూ ఆసక్తి చూపడం గమనార్హం. హైదరాబాద్‌ను గ్లోబల్ పెట్టుబడులకు గమ్యస్థానంగా మార్చడమే లక్ష్యంగా ఈ సదస్సును నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం జరగనున్న భారత్ ఫ్యూచర్ సిటీలో ప్రపంచస్థాయి ఫిల్మ్ స్టూడియోలను ఏర్పాటు చేయాలని సల్మాన్ ఖాన్ యోచిస్తున్నారు. ఈ విషయంపై ఆయన అక్టోబర్ 30న ముంబైలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశమయ్యారు. తెలంగాణ సాధిస్తున్న అభివృద్ధిని ప్రశంసించిన సల్మాన్, రాష్ట్ర ప్రతిష్టను ప్రపంచవ్యాప్తంగా ప్రచారం చేస్తానని హామీ ఇచ్చారు.

మరోవైపు, నటుడు, నిర్మాత అజయ్ దేవగణ్ కూడా హైదరాబాద్‌లో అత్యాధునిక ఫిల్మ్ స్టూడియో, ఫిల్మ్ సిటీని అభివృద్ధి చేసేందుకు తెలంగాణ ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకోనున్నట్లు తెలుస్తోంది. యానిమేషన్, వీఎఫ్ఎక్స్, ఏఐ ఆధారిత స్మార్ట్ స్టూడియోల ఏర్పాటుతో పాటు ఫిల్మ్ ఇండస్ట్రీకి అవసరమైన నిపుణులను తయారుచేసేందుకు ఒక నైపుణ్యాభివృద్ధి సంస్థను కూడా నెలకొల్పాలని ఆయన భావిస్తున్నారు. ఈ ఏడాది జులైలో ఆయన ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డితో భేటీ అయి తన ప్రణాళికలను వివరించారు. ఈ సదస్సులో "తెలంగాణ రైజింగ్ విజన్ 2047" డాక్యుమెంట్‌ను ప్రభుత్వం ఆవిష్కరించనుంది. 2035 నాటికి ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తీర్చిదిద్దడమే ఈ విజన్ లక్ష్యం. సల్మాన్, అజయ్ దేవగణ్ వంటి ప్రముఖుల భాగస్వామ్యం రాష్ట్ర సృజనాత్మక ఆర్థిక వ్యవస్థకు మరింత ఊతమిస్తుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# జి కొత్తపల్లిలో భవానీల పీఠం జ్యోతి వైభవంగా ఊరేగింపు

పెన్ పవర్ ద్వారకాతిరుమల నవంబర్ 04: ఏలూరు జిల్లా, ద్వారక తిరుమల మండలం జి.కొత్తపల్లి గ్రామంలో ఈరోజు గంగన్న గుడి వద్ద భవానీల పీఠం జ్యోతి ఊరేగింపు అంగరంగ వైభవంగా నిర్వహించారు. కాళికా మాత వేషధారణలు, మేళతాళాల నాదం, భక్తుల హర్షధ్వానాలతో గ్రామం మొత్తం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. సాంప్రదాయాన్ని ప్రతిబింబిస్తూ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని జ్యోతి ఊరేగింపునకు ప్రత్యేక అందాన్ని చేకూర్చారు.



పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు



# ఏజెన్సీ ని కమ్మేస్తున్న పొగ మంచు



వై రామవరం, పెన్ పవర్, డిసెంబర్ 4: ఏజెన్సీ ని ఒక మంచు కమ్మేస్తూ ఉదయం వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

రాత్రులు కనిష్ట స్థాయి ఉష్ణోగ్రతలు నమోదవుతూ, చలి తీవ్రత పెరిగిపోయిందని పలువురు అంటున్నారు. అదే విధంగా ఉదయం వాహనదారులు ప్రయాణం చేయాలంటే పొగ మంచు వల్ల రహదారి కూడా కనిపించకుండా ఉందని ఉదయం 7,8 గంటల దాటినా వాహనదారులు లైట్లు వేసుకుని వెళ్లే పరిస్థితులు ఉన్నాయని అంటున్నారు. వాహనదారులు తస్మాత్ జాగ్రత్త అంటున్నారు.

# పంచాయతి రాజ్ వ్యవస్థలో సమర్ధవంతంగా పరిపాలన : కలెక్టర్ కీర్తి చేకూరి

## రాజమహేంద్రవరం, కొవ్వూరులో డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయాలు ప్రారంభం

రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 4పరిపాలన వ్యవస్థలో అవలంబిస్తున్న సంస్కరణల నేపథ్యంలో పంచాయతి రాజ్ వ్యవస్థ కార్యకలాపాలను సమర్థవంతంగా పర్యవేక్షించేందుకు డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయాలను రాజమహేంద్రవరం, కొవ్వూరు డివిజన్ పరిధుల్లో ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. గురువారం రాజానగరం మండలంలోని లాలాచెరువు గ్రామంలో రాజమహేంద్రవరం డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని కలెక్టర్ కీర్తి చేకూరి, ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ , రెవెన్యూ వ్యవస్థలో ఆర్డీవో విధానం ఉన్నట్లుగా పంచాయతీ రాజ్ వ్యవస్థలో కూడా పాలన పర్యవేక్షణ బలోపేతానికి ఈ డివిజనల్ అభివృద్ధి అధికారి వ్యవస్థ ప్రవేశపెట్టినట్లు తెలిపారు.

ఈ వ్యవస్థ అమలుతో డివిజనల్ గ్రామ పంచాయతీ అధికారి, ఉపాధి హామీ అధికారులు, సచివాలయ సిబ్బంది ఒకేచోట పనిచేయడం వల్ల పరిపాలనలో వేగం, జవాబుదారీతనం పెరుగుతుందన్నారు. ఇంత వరకు అభివృద్ధి పనుల నిమిత్తం మండల స్థాయిలో ఎంపిడివోను సంప్రదించాల్సి వచ్చేదని, ఇకపై డివిజన్ స్థాయిలోనే సేవలు అందుబాటులోకి వస్తాయని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా 75 డివిజన్లలో ఈ కార్యాలయాలు ఒకేసారి ప్రారంభించినట్లు తెలిపారు.

ఈ సందర్భంగా ఎంఎల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ ,ఉపాధి హామీ పథకం పనులను పర్యవేక్షించడానికి ఈ వ్యవస్థ దోహదపడుతుందన్నారు. గ్రామ సచివాలయాల పనితీరును, లోపాల్ని పరిష్కరించేలా ఈ కార్యాలయాలు ప్రజలకు త్వరితగతిన సేవలు కీలక పాత్ర పోషిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

అనపర్తి శాసన సభ్యులు నల్లమిల్లి రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ, పంచాయతి రాజ్ పరిపాలనలో క్రమబద్ధీకరణ సాధ్య మవుతుందని, పర్యవేక్షణ కోసం డి డి ఓ వ్యవస్థ అమలులోకి రావడం అభినంద నీయమన్నారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ పనులను సకాలంలో పూర్తి చేసిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి. వెంకట గిరి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తమ్మిరెడ్డి శ్రీనివాస బాబు, అసిస్టెంట్ ఇంజనీర్ వేచర్ల అవినాష్ , కాంట్రాక్టర్ ఎన్. సురేష్ (దొరబాబు) పంచాయతీ కార్యదర్శి చదలవాడ మురళి లనివఅభినందించారు. ఈ కార్యక్రమంలో రుడా చైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరీ, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి వి. శాంత మణి, డివిజనల్ అభివృద్ధి అధికారి పి. వీణాదేవి, డివిజనల్ గ్రామ పంచాయతీ అధికారి ఎమ్. నాగలత, ఎస్.ఇ. ఆర్డబ్ల్యూఎస్ బి.వి. రెడ్డి గిరి , డి ఈ శ్రీనివాస్, ఏ ఈ అవినాష్, కాంట్రాక్టర్ సురేష్ , స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మావోయిజం వద్దు అభివృద్ధే ముద్దు

## మావోయిస్టులకు వ్యతిరేకంగా గిరిజన యువత భారీ ర్యాలీ



చింతూరు, పెన్ పవర్ డిశంబర్ 4: చింతూరు డివిజన్ కేంద్రంలో గురువారం స్థానిక గిరిజన యువత మావోయిస్టులకి వ్యతిరేకంగా భారీ ర్యాలీ నిర్వహించారు. మావోయిజం వద్దు అభివృద్ధే ముద్దు, ఇన్ఫార్మర్ల నెపంతో అమాయకులను చంపొద్దు అంటూ ఆక్రోశ నినాదాలతో యువకులు ర్యాలీని నిర్వహించారు. చింతూరు బస్టాండ్ నుండి మెయిన్ సెంటర్ మీదుగా శబరి బ్రిడ్జి వరకు నినాదాలు చేస్తూ ర్యాలీ కొనసాగింది. అమాయక ఆదివాసీలను సమాచార దాతల పేరుతో హత్యలు చేయడం మావోయిస్టుల కిరాతక చర్యేనని, ఇందుకు గిరిజన సమాజం వ్యతిరేకంగా నిలుస్తోందని యువత స్పష్టం చేశారు. అభివృద్ధి కార్యక్రమాలకు అడ్డంకిగా మావోయిస్టులు వ్యవహరిస్తున్నారని, రోడ్డు నిర్మాణ యంత్రాలను తగలబెట్టడం, వాహనాలను దగ్ధం చేయడం వల్ల మారు మూల గిరిజన గ్రామాలకు రోడ్లు, బస్ సౌకర్యాలు లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విధమైన చర్యలు గిరిజనులను వెనుకబడిపోయేలా చేస్తున్నాయని తెలిపారు. మావోయిస్టుల సిద్ధాంతాలు, బెదిరింపులు, ప్రభావాలకు లొంగకుండా ప్రజా సంక్షేమం కోసం ముందుకు సాగాలని యువత పిలుపునిచ్చారు. మావోయిస్ట్ పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ వారోత్సవాలకు వ్యతిరేకంగా భారీగా పాల్గొన్న గిరిజన యువత తమ నిరసనను ఘాటుగా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చింతూరు పరిసరాల మారుమూల గ్రామాల గిరిజన యువతతో పాటు, స్థానిక యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మోరంపూడి జంక్షన్ వద్ద అక్రమ నిర్మాణాన్ని కూల్చివేసిన కార్పొరేషన్ అధికారులు

## అక్రమ నిర్మాణదారులకు కమిషనర్ రాహుల్ మీనా హెచ్చరిక



రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 4 నగరంలో అనుమతి లేకుండా నిర్మాణాలు చేపట్టిన భవనాలపై కూల్చివేత చర్యలు తీసుకుంటామని నగరపాలక సంస్థ కమిషనర్ రాహుల్ మీనా హెచ్చరించారు. భవన నిర్మాణ అనుమతులను అతిక్రమించి నిర్మాణం చేసిన భవన యజమానులందరికీ నోటీసులు అందజేశామని ఆయన తెలిపారు. అక్రమ భవన నిర్మాణాలను క్రమబద్ధీకరించుకోవడానికి ప్రభుత్వం కల్పించిన బిల్డింగ్ పీనలైజేషన్ స్కీమ్ (బి పి ఎస్ 2025) అవకాశాన్ని వినియోగించు కోవాలని ఆయన కోరారు. లేనిచో భవన యజమానులపై మున్సిపల్ చట్టం ప్రకారం అక్రమ నిర్మాణాల కూల్చివేత చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. గురువారం మోరంపూడి జంక్షన్ వద్ద ఒక అక్రమ నిర్మాణాన్ని కూల్చివేయటం జరిగిందన్నారు. ఈనెల 1వ తేదీన ఇదే పత్రికలో నగరంలో చోటుచేసుకుంటున్న అక్రమ భవన నిర్మాణాలపై వార్తా కథనం ప్రచురించిన సంగతి విధితమే. నగర విస్తరణ, ప్రయోజనాలు, ప్రజల భద్రత ప్రణాళికాబద్ధమైన నగరాభివృద్ధికి విఘాతం కలిగించే నిర్మాణాలపై కార్పొరేషన్ ఉక్కుపాదం మోపుతుందని ఆయన హెచ్చరించారు. దశాబ్ద కాలంగా పాలకవర్గం లేకపోవడం, ఉన్నత అధికారుల పర్యవేక్షణ లేకపోవడం, విధి నిర్వహణలో క్రింది స్థాయి సిబ్బందిలో నిర్లక్ష్యం వెరసి నగరంలో అక్రమ భవన నిర్మాణాలు జోరుగా సాగడంతో నగర ప్రజలు పలు సమస్యలు ఎదుర్కొంటున్నారు. రానున్న గోదావరి పుష్కరాల నేపథ్యంలో నగరంలో అక్రమ భవన నిర్మాణాల పై ఎట్టకేలకు కార్పొరేషన్ అధికారులు రంగంలోకి దిగి కూల్చివేత చర్యలు తీసుకోవడం పట్ల నగర ప్రజలు, ప్రజా సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నగర సుందరీకరణకు, అభివృద్ధికి దోహదపడే చర్యలను కొనసాగించాలని పలువురు భావిస్తున్నారు.

# కుక్కునూరు ఉత్కంఠకు తీసిన టిడిపి

- మండల అధ్యక్షుడిగా 'నాగు' దాదాపు ఖరారు..!
- పార్టీ అధిష్ఠానం సంకేతాలు స్పష్టం
- మూడు నెలల అంతర్గత పోరుకు తెరపడే సూచనలు
- మొలిశెట్టి నాగేశ్వరరావుపైనే ఏకగ్రీవ వైఖరి
- గ్రామీణ స్థాయిలో బలమైన నెట్‌వర్క్-పార్టీకి నూతన ఊపు
- వర్గపోరు ముగింపునకు చేరువ
- నాయకత్వ ఎంపికతో కేడర్ ఏకగ్రీవ తీర్మానం
- త్వరలో అధికారిక ప్రకటన
- జిల్లా తీర్మానం పూర్తికాగానే హైకమాండ్ గ్రీన్ సిగ్నల్
- వ్యూహాత్మక నాయకత్వానికి గుర్తింపు
- నాగు ఎంపిక వెనుక ఉన్న కీలక కారణాలపై చర్చలు

బ్యూరో రిపోర్ట్ పెన్ పవర్ ఏలూరు/ కుక్కునూరు డిసెంబర్ 4: కుక్కునూరు మండలంలో గత మూడు నెలలుగా టీడీపీ లో కొనసాగుతున్న అంతర్గత రాజకీయ చర్చలకు ఒక నిర్ణయాత్మక ముగింపు దిశగా పరిణామాలు వికసిస్తున్నాయి. మండల అధ్యక్ష పదవిపై ఎన్నాళ్లుగానో ఊహాగానాలు, వర్గపోరు, లాబీయింగ్, పైస్థాయి నేతలకు సమాచార బాటలు..అన్ని దశలూ పూర్తి చేసి పార్టీ అధిష్ఠానం చివరకు తన స్పష్టమైన సంకేతాన్ని ఇచ్చినట్లు విశ్వసనీయ సమాచారం అందింది.

మూడునెలలుగా ఉత్కంఠకు గురిచేసిన పదవి

ఈ మూడు నెలలో పదవి కోసం ఇద్దరు–ముగ్గురు నాయకుల పేర్లు చర్చల్లో వినిపించినా, పునాదుల నుంచి ఉన్న ప్రజాదరణ, పార్టీ నిబద్ధత, కుక్కునూరులో టిడిపి శక్తి వ్యూహాన్ని గాడినపడేసే సామర్థ్యం%ఖశ్రీశ్రీ ఏశీఎఎఅవ%పార్టీ ఫ్యాక్టర్‌గా పనిచేశాయి. "నాగు తప్ప మరో ప్రత్యామ్నాయం లేదు" అన్న తీర్పు స్థానిక శ్రేణుల్లో గత నెల నుంచే బలంగానే వినిపిస్తోంది.

పార్టీ అధిష్ఠానానికి స్పష్టమైన సమాచారం

పార్టీ రాష్ట్రస్థాయి కీలక నేతలు, జిల్లా ఇన్‌చార్జిలతో జరిగిన పలు రౌండ్ల చర్చల్లో మొలిశెట్టి నాగేశ్వరరావు (నాగు) పేరు దాదాపు ఏకగ్రీవంగా ఖరారైనట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి.

పార్టీ అధిష్ఠానం కూడా "స్ట్రాంగ్ ఆప్షన్ – ఒన్‌లీ నాగు" అనే దిశగా ఫైనల్‌గా మొగ్గుచూపినట్లు సమాచారం. నిర్ణయం అధికారిక ప్రకటన రూపంలో వచ్చే అవకాశాలు దగ్గరలోనే ఉన్నాయని తెలుస్తోంది.

నాగు ఎంపిక వెనుక ఉన్న ప్రధాన అంశాలు

పార్టీ పట్ల ఆయనకు ఉన్న దశాబ్దాల అనుభవం

గ్రామీణ స్థాయిలో బలమైన నెట్‌వర్క్

ఎన్నికల సమయంలో కేడర్‌ను ఏకం చేసే నాయకత్వం

జనాల్లో వ్యక్తిగత ఇమేజ్ మరియు అందుబాటు

వైపక్షం కంటే ముందు టిడీపీ బలం పెంచగల వ్యూహాత్మక ఆలోచన

ఈ అంశాలన్నీ కలిసి నాగుని ఎంపికను సులభతరం చేశాయని విశ్లేషకులు భావిస్తున్నారు.

వర్గపోరు ఆగిపోయే సూచనలు

ఈ నిర్ణయంతో గత మూడు నెలలుగా మండలంలో కనిపిస్తున్న వర్గ విభజనలు, అంతర్గత అసంతృప్తి, అనధికార శక్తి ప్రదర్శనలుఇవి అన్నీ తగ్గే అవకాశం ఉందని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. పార్టీ కేడర్ కూడా ఈ నిర్ణయాన్ని స్వాగతించే మూడ్‌లో ఉన్నట్లు అంచనా.

మండల టిడిపికి కొత్త ఊపు

కుక్కునూరు మండల టిడిపి ప్రస్తుతం బలోపేత దిశలో అడుగులు వేస్తున్న సమయం. ఈ సందర్భంలో ఒక అంగీకారమైన నాయకుడి నేతృత్వం అవసరం అత్యవసరం. నాగు నేతృత్వంలో రాబోయే రోజుల్లో పార్టీ పునర్నిర్మాణం, బూత్ స్థాయి బలపరిచే చర్యలు వేగం పందే అవకాశాలు ఉన్నాయి.

అధికారిక ప్రకటన ఎప్పుడు?

పార్టీ వర్గాల సమాచారం ప్రకారం, జిల్లా స్థాయి తీర్మానం పూర్తి కాగానే రాష్ట్రాధిష్ఠానం ఏ రోజు అయినా అధికారిక ప్రకటన చేయవచ్చు. ఆ ప్రకటనతో నెలల తరబడి సాగిన అంతర్గత సందేహాలు, స్పెక్యులేషన్లు అన్నీ ముగియనున్నాయి.



# పంచాయతీల ద్వారా స్వచ్ఛమైన పరిపాలన

రాష్ట్ర ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



**రంపచోడవరం/ గంగవరం, పెన్ పవర్ ,డిసెంబర్ 4 :**రాష్ట్రంలో పంచాయతీల పరిధిలో ప్రజలకు సత్వరమైన వివిధ రకాలైన సేవలు అందించే విధంగా డివిజన్ స్థాయిలో డివిజనల్ డెవలప్మెంట్ అధికారి కార్యాలయాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆంధ్ర ప్రదేశ్ ఉపముఖ్యమంత్రి కె. పవన్ కళ్యాణ్ వర్చువల్ ప్రోగ్రాం ద్వారా తెలిపారు. గురువారం రంపచోడవరం లో డివిజనల్ డెవలప్మెంట్ అధికారి కార్యాలయం వర్చువల్ ప్రోగ్రాం ద్వారా ప్రారంభోత్సవానికి ఐటీడీఏ ఏపీవో జనరల్ డిఎన్వి రమణ, డివిజనల్ డెవలప్మెంట్ అధికారి కే.కోటేశ్వరరావు, సబ్ కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారిని యం. సావిత్రి ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ సందర్భంగా చిత్తూరు జిల్లా నుండి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కె. పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ రాష్ట్రంలో పంచాయితీ, రూరల్ డెవలప్మెంట్ కార్యాలయాలు ఒకే గొడుగు కిందకు తీసుకువచ్చే విధంగా రాష్ట్రంలో 77 డివిజనల్ డెవలప్మెంట్ అధికారి కార్యాలయాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. ప్రతి పంచాయతీలో త్రాగునీరు, పారిశుధ్య కార్యక్రమాలు, డ్రైనేజీ తదితర కార్యక్రమాలు ఎప్పటికప్పుడు పరిరక్షించే విధంగా ఈ డివిజనల్ డెవలప్మెంట్ అధికారి కార్యాలయాలు దోహదపడతాయని ఆయన అన్నారు. ఈ డివిజనల్ డెవలప్మెంట్ కార్యాలయంలో డివిజనల్ పంచాయతీ అధికారి కార్యాలయం, ఉపాధి హామీ పథక ఏపీడీ కార్యాలయం మొత్తం మూడు కార్యాలయాలు ఉంటాయని ఆయన అన్నారు. పంచాయతీరాజ్ శాఖలో రాష్ట్ర మొత్తం మీద సుమారు పదివేల మందికి వివిధ కేడర్ల వారికి ప్రమోషన్స్ ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా ఆయా గ్రామాలలో ఉపాధి కార్యక్రమాల ద్వారా గ్రామాలు అభివృద్ధి చేయుటకు ఈ కార్యాలయాలు ఎంతగానో ఉపయోగపడతాయని అదేవిధంగా జాబ్ కార్డ్ ఉన్న ప్రతి వారికి ఉపాధి పనులు కల్పించడం జరుగుతుందని ఆయన అన్నారు. డివిజనల్ డెవలప్మెంట్ అధికారి కె. కోటేశ్వరరావు నూతన కార్యాలయ భవనం లో వెంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని పట్టుకొని వేదమంత్రాలతో భవనం లోపలికి ప్రవేశించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఎంపీడీవోలు ప్రసాద్,లక్ష్మణ్, కుమార్,సాల్మన్ రాజ్, కిషోర్, డిప్యూటీ ఎంపీడీవో వై. రాజు, ఉపాధి హామీ పథకం ఏపీవోలు, పంచాయతీ కార్యదర్శి కామరాజు, అదేవిధంగా పంచాయతీ సచివాలయాలకు సంబంధించిన కార్యదర్శులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టిడిపిపార్టీ మండలప్రధాన కార్యదర్శిగా పాయం

టిడిపిపార్టీ మండలఅధ్యక్షులు బొర్రానరేష్,కుమార్,



**వి.ఆర్.పురం పెన్.పవర్ .డిసెంబర్.4:**తెలుగుదేశంపార్టీ అధిష్టానంఆదేశాల మేరకు రంపచోడవరంనియోజకవర్గం ఎమ్మెల్యేమిర్యాల శిరీషదేవి,ఆదేశానుసారం వి.ఆర్.పురంతెలుగుదేశంపార్టీమండలఅధ్యక్షులు బొర్రానరేష్,కుమార్, గురువారం తెలుగుదేశంపార్టీ మండలప్రధానకార్య దర్శిగాపాయం రామారావును నియమించినట్లు ఒకప్రకటనలో మీడియా కుతెలిపారు.ఈ సందర్భంగా బొర్రానరేష్,కుమార్,మాట్లాడుతూ మండలంలోని తెలుగుదేశంపార్టీ నాయకులు కార్యకర్తలుఅందరూ కలసికట్టుగాఉండి పార్టీ బలోపేతానికికృషిచేయాలని, కోరారు.తెలుగుదేశం పార్టీఅధిష్టానంటిడిపిపార్టీలోకష్ట పడిపనిచేసే కార్యకర్తలనుగుర్తింస్తుదని,పేర్కొన్నారు.

## పర్యాటక రంగం వేగవంతమైన పురోగతి -ఎంపీ సానా సతీష్ బాబు



**కాకినాడ, పెన్ పవర్, డిసెంబర్ 4:**ఆంధ్రప్రదేశ్‌లో పర్యాటక రంగం 2024లో గణనీయమైన వృద్ధి సాధించినట్లు రాజ్యసభలో ఎంపీ సానా సతీష్ బాబు అడిగిన ప్రశ్నకు కేంద్ర పర్యాటక మంత్రి గజేంద్ర సింగ్ శేఖావత్ ఇచ్చిన సమాధానంలో వెల్లడించారు.దేశీయ పర్యాటకుల సందర్శనలు 2020లో 7.08 కోట్ల నుంచి 2024లో 29.02 కోట్లకు పెరిగాయని, విదేశీ పర్యాటకుల సంఖ్య కూడా కోవిడ్ అనంతరం పునరుద్ధరించుకుని 2020లో 67,591 నుంచి 2024లో 2.62 లక్షలకు పెరిగిందని తెలిపారు. ఈ వృద్ధికి దేఖో అప్నా దేశ్ కార్యక్రమం, ఉత్సవ్ పోర్టల్ ద్వారా సాంప్రదాయ కళలు, సంగీతం, వంటకాలు, వస్త్రకళల ప్రాచుర్యం, అలాగే రాష్ట్ర కూటమి ప్రభుత్వ ప్రోత్సాహం కారణమని మంత్రి పేర్కొన్నారు.యూత్ హాస్టల్స్ అంశంపై ఎంపీ అడిగిన మరో ప్రశ్నకు స్పందించిన కేంద్ర యువజన వ్యవహారాలు %డ% క్రీడల మంత్రి డా. మాన్సుఖ్ మాండవీయ మాట్లాడుతూప్రస్తుతం కడప, తిరుపతి, విశాఖపట్నం, విజయనగరం యూత్ హాస్టల్స్ మాత్రమే పనిచేస్తున్నాయని, విజయవాడ హాస్టల్ నిర్వీర్యంగా ఉందని చెప్పారు. గత ఐదేళ్లలో రాష్ట్రంలో కొత్త యూత్ హాస్టల్స్ నిర్మించలేదని స్పష్టం చేశారు. వసతుల విస్తరణ, ఆధునీకరణల విషయాల్లో హాస్టల్ మేనేజర్లు లేదా మేనేజ్‌మెంట్ కమిటీలు ప్రతిపాదనలు పంపినపుడే కేంద్రం పరిశీలిస్తుందని, గత ప్రభుత్వంలో అలాంటి ప్రతిపాదనలు ఏవీ రాలేదని మంత్రి తెలిపారు.

## ఘనంగా భారత నావికా దినోత్సవ వేడుకలు



**కాకినాడ, పెన్ పవర్ డిసెంబర్ 4:** స్థానిక రమణయ్యపేటలో శ్రీ సత్య దంత వైద్యశాల మరియు అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో భారత నావికా దినోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా భారత నౌకాదళ అధికారి కర్రి రాజును ప్రత్యేకంగా సత్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ డాక్టర్ అడ్డాల సత్యనారాయణ తెలిపారు ప్రతి సంవత్సరం డిసెంబర్ 4న భారత నావికా దినోత్సవం జరుపుకుంటారని, 1971 భారత్%–%పాక్ యుద్ధంలో భారత నావికాదళం తూర్పు పాకిస్తాన్ (ప్రస్తుత బంగ్లాదేశ్) విమోచనలో కీలకపాత్ర పోషించిందని చెప్పారు.1971 డిసెంబర్ 4న భారత నేవీ పాకిస్తాన్ నౌకాదళ నౌకలను ధ్వంసం చేయడంతో పాటు కరాచీ నౌకాశ్రయంపై దాడి చేసి అణిచివేసిందని వివరించారు.భారత రక్షణకు, సముద్ర సరిహద్దుల రక్షణకు, ఆర్థిక ప్రయోజనాల పరిరక్షణకు నేవీ అందిస్తున్న సేవలు అపారమని అన్నారు. విపత్తు పరిస్థితుల్లో సహాయక చర్యలు, రక్షణ కార్యకలాపాలు,అంతర్జాతీయ శాంతిభద్రతలను కాపాడటంలో నేవీ పాత్ర అత్యంత ముఖ్యమైన దని డాక్టర్ అడ్డాల పేర్కొన్నారు.కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్,ప్రసాద్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువ దంపతుల మృతి




**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 4 :**రాజానగరం జాతీయ రహదారిపై గురువారం జరిగిన ఘోర ప్రమాదంలో నందరాడకు చెందిన దంపతులు లీలా ప్రసాద్ (23), సోనియా (20) మృతి చెందారు. బ్యాంకు పని నిమిత్తం స్కూటీపై రాజానగరం వచ్చి, వైఎస్ఆర్ జంక్షన్ వద్ద రోడ్డు దాటుతుండగా.. రాజమహేంద్రవరం వైపు నుంచి అతివేగంగా వచ్చిన లారీ అదుపుతప్పి వారిని ఢీకొట్టిందని వీరయ్య గౌడ్ తెలిపారు. డ్రైవర్ ను అదుపులో తీసుకున్నట్లు, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. దీంతో వారి మూడు నెలల పసిపాప అనాథగా మిగిలిందని స్థానికులు ఆవేదన చెందారు.

## భూసార ఆవశ్యకతపై విద్యార్థులకు అవగాహన



**రౌతులపూడి పెన్ పవర్ డిసెంబర్ 4:**రౌతులపూడి మండలం రౌతులపూడి మండలం ఏ మల్లవరం గ్రామ పరిధిలో ఉన్న ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల విద్యార్థులకు. రౌతులపూడి మండల వ్యవసాయ శాఖ అధికారి రెడ్డి ఈశ్వర్, ఆత్మ వారి సౌజన్యంతో గురువారం భూసార పరీక్షల ఆవశ్యకత మరియు ప్రాధాన్యత మట్టి నమూనాలు సహకరించే విధానం తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు మట్టిలో ఉన్న స్థూల మరియు సూక్ష్మ పోషకాలు గురించి , భూసార పరీక్ష పత్రం అంశాలపై అవగాహన కార్యక్రమం కల్పించడం జరిగింది. ఈ అవగాహన కార్యక్రమంలో వ్యవసాయ అధికారి ఈశ్వర్ మాట్లాడుతూ నేలలోని కొంత మట్టిని సేకరించి రసాయన పద్ధతుల ద్వారా లేదా ఇతర విశ్లేషణ పద్ధతుల ద్వారా పరీక్షించటం వలన నేలలో మొక్కకు కావాలసిన పోషక పదార్థాలు ఏయే పాళ్ళలో ఉన్నాయో తెలుసుకోవచ్చుని విద్యార్థులకు తెలియజేశారు. నేలలో ఉన్న నత్రజని, భాస్వరం, పొటాషియం మొదలైన పోషక పదార్థాలను మొక్కలు సేకరించటం వలన భూసారం తగ్గుతూ ఉంటుంది, అందువలన పంటను వేసే ముందే మట్టి నమూనా పరీక్షించటం ద్వారా ఆ నేలలో తగ్గిన పోషకాలను తెలుసుకొని పంట వేసినప్పుడు తగ్గిన పోషక పదార్థాలను ఎరువుల రూపంలో అందిస్తే సరిపోతుంది వివరించారు.

రైతు నేల యొక్క పోషక సామర్థ్యాన్ని తెలుసుకోవడం వలన ఏ నేలలో ఏ పంట వేస్తే బాగా పెరిగి మంచి దిగుబడులు వస్తాయో తెలుసుకొని మంచి దిగుబడులు ఇచ్చే పంటను పండించడానికి అవకాశం ఏర్పడుతుంది తెలిపారు. వేసిన పంటకు నేలలో తగు నిష్పత్తిలో పోషకాలు లేనపుడు భూసార పరీక్ష ద్వారా నేలలో ఏ పోషకాలు తగ్గినాయో ఆ పోషకాలను మాత్రమే నేలకు అందించడం వలన పంట మంచి దిగుబడిని అందించడమే కాక నేలకు అందించే పోషకాల ఖర్చును బాగా తగ్గించుకోవచ్చు, దీని ద్వారా పంటపై పెట్టే పెట్టుబడి తగటమే కాక మంచి దిగుబడుల వలన మంచి ఆదాయం పొందవచ్చు అన్నారు . పంట పండించడానికి నేలకు సరిపడ పోషకాలను అందించటం వలన నేల వాతావరణంలో ఏర్పడే దుష్పరిణామాలను అరికట్టడమేకాక భవిష్యత్ తరాలకు పంట పండించడానికి అనుకూలమైన మంచి నేలను అందించగలుగుతాము వ్యవసాయ అధికారి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ టి ఎల్ ఏవో ఎన్ విజయ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ ఎన్ సాయి , సైన్స్ టీచర్ ఆర్ రాజ , బి టి ఎం ఎన్ బాబురావు , వ్యవ సాయ సహాయకులు సతీష్ , కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉప ఆలయాల ఉత్సవాల నిర్వహణపై ద్వారక తిరుమల దేవస్థానం చిన్నచూపు ?



**ఏలూరు డిసెంబర్ 4 పెన్ పవర్:** పవిత్ర పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం పరిధిలోని ఉప ఆలయాల ఉత్సవాల నిర్వహణ పట్ల దేవస్థానం అధికారులు చిన్న చూపు చూస్తున్నారని భక్తుల నుండి విమర్శలు వ్యక్తమవుతున్నాయి. దేవస్థానం పరిధిలోని స్థానిక ఉప ఆలయాలైన,చెరువు వీధిలోని వల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర దేవాలయం అమ్మవార్లను గ్రామోత్సవ షష్టి ఉత్సవాలు గత నెల 23 నుండి 29 వరకు నిర్వహించారు. ఉత్సవాల సందర్భంగా స్వామివారిని, అమ్మవార్ల గ్రామోత్సవాన్ని భక్తులకు తెలియపరచలేదని స్వామి వారి భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామోత్సవానికి నెమలి వాహనంపై తీసుకు వస్తున్న సమాచారాన్ని, ఉత్సవానికి సంబంధించిన ఏర్పాట్లను భక్తులకు ప్రకటన రూపంలో గానీ, టామ్ టామ్ వేసి గాని తెలియక పరచడం తెలియపరచక పోవడంతో స్వామి వారి భక్తులు ఈ ఉత్సవాల్లో పాల్గొనలేకపోయామని వాపోతున్నారు.స్వామివారి భక్తులు అనుకున్నంతగా ఘనంగా ఉప ఆలయాల ఉత్సవాలతో పాటు, షష్టి ఉత్సవాలు నిర్వహించడం లేదని స్వామి వారి భక్తులు వ్యాఖ్యానిస్తున్నారు. సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి షష్టి ఉత్సవాల సందర్భంగా స్వామివారిని, అమ్మవార్లను నెమలి వాహనంపై గ్రామోత్సవానికి తీసుకు వస్తున్న సమయంలో గ్రామంలోని భక్తులు ఎవరికీ కూడా స్వామివారు గ్రామోత్సవానికి వస్తున్నారు.అన్న విషయం తెలియపరచలేదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. స్వామివారిని పురవీధులలో ఊరేగింపులో ఎటువంటి ఆధ్యాత్మిక భజనలు, కోలాటాలు, అలంకరణలు వివిధ దేవీ,దేవతల వేషధారణలు ఊరేగింపులో ఏర్పాటు చేయలేదని,స్వామి వారి భక్తుల నుండి ఆరోపణలు వ్యక్త మార్చి ఉన్నాయి. ఆదాయం తక్కువగా ఉన్న ఉప దేవాలయాలను నిర్వహణను,ఉత్సవాలను దేవస్థానం అధికారులు, కార్యనిర్వహణాధికారి, చిన్నచూపు చూస్తున్నారు అని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.చిన్న చిన్న దేవాలయాల్లో కూడా కమిటీలు ఏర్పాటుచేసి, ఉత్సవాలను,ఊరేగింపు కార్యక్రమాలు ఎంతో వైభవంగా చేస్తున్నారని, సాక్షాత్తు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంకు ఉపాలయాలను దేవస్థానం చిన్నచూపు చూపుతోందని సర్వత్రా భక్తుల నుండి వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. దేవస్థానం అధికారులు,పాలకవర్గం ఉప ఆలయాల ఉత్సవాలను ముందస్తుగా భక్తులకు తెలియపరచి, ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని స్వామివారి భక్తులు కోరుచున్నారు.

## భగవద్గీత పై శ్లోక పఠన పోటీలు మెంటర్ కళ్యాణి ప్రసాద్.



**గోపాలపురం, పెన్ పవర్, డిసెంబర్ 4.** భగవద్గీత మహత్తరమైన గ్రంథమని ప్రతి ఒక్కరు చదివి తమ జ్ఞానాన్ని మరింత పెంపొందించుకోవాలని ఇస్కాన్ భగవద్గీత పాఠశాల లెర్న్ గీత లివ్ గీత మెంటర్ వెలగా కళ్యాణి ప్రసాద్ అన్నారు. పూజ్య గురువు డాక్టర్ శ్రీ లక్ష్మీధర్ బెహ్రా డైరెక్టర్ ఆదేశానుసారం మెట్ట ప్రాంతంలో ఆధ్యాత్మిక గ్రంథమైన భగవద్గీత పై శ్లోక పఠన,క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఈనెల 7వ తేదీన గోపాలపురం ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో జరిగే ఈ పోటీలకు ఆసక్తి ఉన్న విద్యార్థిని విద్యార్థులు హాజరవాలని కోరారు. భగవద్గీత సారాంశమైన 12 పేజీలపై పోటీ ఉంటుందని, ఏడవ అధ్యాయం జ్ఞాన విజ్ఞాన యోగంలోని 30 శ్లోకములు కు సంబంధించి పోటీ నిర్వహించనున్నామన్నారు. పోటీల్లో వివిధ విభాగాలలో గెలుపొందిన వారికి 12 వేల రూపాయలు అందించనున్నామన్నారు. ఇప్పటికే గోపాలపురం, కొయ్యలగూడెం, కొవ్వూరు తదితర మండలాల్లోని విద్యాసంస్థల్లో విద్యార్థులకు పోటీలపై వివరించడం జరిగిందన్నారు. పోటీలకు వచ్చే విద్యార్థులకు భోజన వసతి సౌకర్యాన్ని ఏర్పాటు చేసినట్లు కళ్యాణీ ప్రసాద్ తెలిపారు.

## దత్తాత్రేయుని దర్శించుకున్న ఎమ్మెల్యే మద్దిపాటి



**గోపాలపురం, పెన్ పవర్, డిసెంబర్ 4:**నియోజకవర్గంలోని నల్లజర్ల మండలం దూబచర్ల గ్రామంలో కొలువై ఉన్న దత్త సాయి పంచవతార క్షేత్ర పీఠాన్ని స్థానిక శాసనసభ్యులు మద్దిపాటి వెంకట్రాజు గురువారం సందర్శించారు. దత్తాత్రేయుని జయంతిని పురస్కరించుకుని ఆ ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యేను వేదమంత్రాల నడుమ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం జరిగే పూజ స్వామి వారి సేవ కార్యక్రమంలో ఎమ్మెల్యే భాగస్వామి అయ్యారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వారి ఆశీస్సులు నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరిపై ఉండాలని, అందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. ఆయన వెంట పలువురు నాయకులు, భక్తులు ఉన్నారు.

## శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి సేవలో జగదీశ్వరి విజయ్ దంపతులు.



**గోపాలపురం, పెన్ పవర్, డిసెంబర్ 4.** పోలవరం నియోజకవర్గం లోని గూటాల గ్రామంలోవేంచేసియున్న శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి జయంతి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ ఉత్సవాల సందర్భంగా జరిగే ప్రత్యేక పూజా కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అకాడమీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి, ఆంధ్రప్రదేశ్ ఎస్ టి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి విజయ్ నాయక్ దంపతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు స్వామివారికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేసి నైవేద్యాలు సమర్పించారు. ఆలయ అర్చకులు వారికి ఘనంగా స్వాగతం పలికారు. ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ ఆటపాకుల వెంకటేశ్వరరావు, మొగలహరిబాబు తదితరులు జగదీశ్వరి దంపతులను ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు భగవంతునిపై భయభక్తులు కలిగి ఉండాలన్నారు. ఆధ్యాత్మిక చింతనతో ఉండడంవల్ల శారీరకంగా, మానసికంగా ఉల్లాసంగా ఉంటారన్నారు. దేవుని సేవలో ఉన్నవారు సకల ప్రాణులపై ప్రేమాభిమానాలు చూపిస్తారు అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, భక్తులు మంగిన వెంకటరమణ, పాదం ప్రసాద్, కొణతాల ప్రసాద్, కోడి శ్రీనివాస్, ఎడ్ల వినోద్, నల్ల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## మధురపూడి కనకదుర్గమ్మ తల్లి తీర్థానికి భారీ ఏర్పాట్లు..

ఆలయ కమిటీ సభ్యులు..



**కోరుకొండ, పెన్ పవర్, డిసెంబర్ 4:** కోరుకొండ మండలం మధురపూడి కనకదుర్గమ్మ తల్లి ఆదివారం ఉదయం అమ్మవారి తీర్థ మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు. ఈ సందర్భంగా గురువారం ఉదయం అమ్మవారి ఆలయం వద్ద పౌర్ణమి సందర్భంగా దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం మరియు మహిళలకు జాకెట్ ముక్క పసుపు కుంకుమ అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఆదివారం నాడు అమ్మవారి తీర్థ మహోత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేశామని వచ్చిన భక్తులు అందరికీ అమ్మవారి దర్శనం కలిగించే లాగా ఏర్పాట్లు చేసామని ఈ కార్యక్రమానికి రాజకీయ ప్రజాప్రతినిధులు ప్రముఖులు వస్తారని కమిటీ సభ్యులు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో కోనే రామకృష్ణ, ఆకుల శ్రీనివాస్, పిల్ల వీర వెంకట్రావు, గణేశుల పోసియ్య, గణేశుల త్రిమూర్తులు, మాధవరపు గంగారావు, తదితరులు పాల్గొన్నారు

## ప్రతి గింజను మద్దతు ధరకు కొనుగోలు చేయాలి - కౌలు రైతుల సంఘం డిమాండ్



**కాజులూరు, పెన్ పవర్ డిసెంబర్ 4:**ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం ప్రభుత్వం వెంటనే ప్రతి గింజ ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా సంఘ ప్రతినిధులు కాజులూరు మండలం లోని కాజులూరు, దుగుదూరు, కొయ్యేరు గ్రామాల్లో ఉన్న ధాన్యం రాశులను పరిశీలించారు.దుగుదూరులో మాట్లాడుతూ నాయకులు పేర్కొన్న వివరాల ప్రకారం కాజులూరు మండలంలో సగానికి పైగా ధాన్యం ఇంకా కలాల్లోనే ఉందని, వెంటనే సీఎంఆర్ ద్వారా కొనుగోలు ప్రక్రియను ప్రారంభించాలని వారు కోరారు. భూయజమానులు కాగితాలు ఇవ్వకపోవడంతో కౌలు రైతులు భారీ నష్టాలను ఎదుర్కొంటున్నారని, 75 కేజీల ధాన్యానికి 1770 రూపాయలు రావాల్సిందిగా ఉండగా కేవలం 1550 రూపాయలకే అమ్ముకోవడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు.రైతు సేవా కేంద్రాల్లో ధాన్యం తూచేందుకు కావాల్సిన కాటాలు, జట్లు లేకపోవడంతో రైతులు మళ్లీ మధ్యవర్తులను ఆశ్రయించాల్సి వస్తోందని విమర్శించారు. ఇవన్నీ ప్రభుత్వం సమకూర్చాలని వారు డిమాండ్ చేశారు.జిల్లాలో 80 శాతం భూమిని కౌలు రైతులే సాగు చేస్తున్నప్పటికీ, సాగు చేయని భూ యజమానులకు రెండుసార్లు అన్నదాత సుఖీభవ నిధులు జమయ్యాయని, కానీ పుస్తెలు తాకట్టుపెట్టి వ్యవసాయం చేస్తున్న కౌలు రైతులకు ఒక్క రూపాయి సాయం కూడా లభించలేదని నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు.కౌలు రైతులకు పంట నష్టం భరిస్తూ రక్షణ లేదు, అన్నదాత సుఖీభవ లేదు, నూతన కౌలు చట్టం లేదు, పంటల భీమా లేదుఇవన్నీ లేని పరిస్థితిలో "రైతన్న నీకోసం" కార్యక్రమం ఎంతమాత్రం ఉపయోగం లేకుండా పోతుందని వారు అన్నారు.

## అడవి నేపథ్యంలో సాగే మూగ ప్రేమ కథా చిత్రం మోగ్లీ ని ఆదరించాలి

చిత్రం ప్రమోషన్ లో హీరో, హీరోయిన్లు రోషన్ కనకాల ,సాక్షి



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 4 :**అడవిలో జీవించే యువకుడికి , మూగ యువతి కి మధ్య జరిగిన ప్రేమ నేపథ్యంలో తెరకెక్కిన యూత్ కథా చిత్రం మోగ్లీ ని ఆదరించాలని చిత్రం హీరో, హీరోయిన్లు రోషన్ కనకాల, సాక్షిలు ప్రేక్షకులను కోరారు. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ సమర్పణ లో, సందీప్ రాజ్ దర్శకత్వంలో తయారైన మోగ్లీ చిత్రం ఈనెల 12వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా థియేటర్లో విడుదల కానుంది. ఈ సందర్భంగా చిత్రం ప్రమోషన్ లో భాగంగా గురువారం నగరానికి విచ్చేసిన హీరో, హీరోయిన్లు, హాస్య నటుడు హర్ష లు మీడియా సమావేశంలో పాల్గొన్నారు. దేవదాసు కనకాల మనవడు, సుమ, రాజీవ్ కనకాల కుమారుడు రోషన్ కనకాల మాట్లాడుతూ, కలర్ ఫోటో చిత్ర దర్శకుడు సందీప్ రాజ్ దర్శకత్వంలో రూపొందించిన ఈ చిత్రంలో తన పాత్ర ఎంత ఇష్టంతో, కష్టంతో చేశానని ఈ చిత్రాన్ని ఆదరించాలని కోరా సంజన సంజన భాషను రు. హీరోయిన్ సాక్షి మాట్లాడుతూ, తాను ఈ చిత్రంలో మూగ ,చెవిటి యువతి పాత్ర పోషించానన్నారు. ఒక ఉపాధ్యాయురాలి సహకారంతో సంజ్ఞ ల భాష తెలుసుకొని దర్శకుడు సూచనల మేరకు నటించినట్లు ఆమె తెలిపారు. హాస్యనటుడు హర్ష మాట్లాడుతూ, తాను గతంలో నటించిన చిత్రాల కన్నా భిన్నంగా ఈ చిత్రంలో హాస్యంతో పాటు ఎమోషనల్ పాత్రను పోషించానన్నారు.ః

## నలుగురు పేకాటరాయుళ్ల అరెస్ట్



**జగ్గంపేట, పెన్ పవర్, డిసెంబర్ 4:** మండలంలోని గుర్రంపాలెం గ్రామ శివారున పేకాట ఆడుతున్నట్లు సమాచారం రావడంతో గురువారం జగ్గంపేట ఎస్సై టి.రఘునాథరావు తన సిబ్బందితో దాడి చేశారు. ఈ దాడిలో నలుగురు పేకాటరాయుళ్లను అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.10,050 నగదు స్వాధీనం చేసుకున్నారు. దీనిపై కేసు నమోదు చేసి జూదరులను కోర్టులో హాజరు పరుస్తామన్నారు. మండల గ్రామాల్లో ఎవరైనా జూదానికి పాల్పడితే చర్యలు తప్పవని ఎస్ఐ రఘునాథరావు హెచ్చరించారు.

## పెదపాడు మండలంలో తాగునీటి సరఫరా మోటార్ల నిర్వహణ అస్తవ్యస్తం



**ఏలూరు డిసెంబర్ 4 పెన్ పవర్:** పెదపాడు మండలంలో సాగునీటిని సరఫరా చేసే మోటార్ల నిర్వహణ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది.2019 నుండి 2025 వరకు మండలంలో తాగునీటి సరఫరా మోటార్ల రిపేర్లకు 15వ ఆర్థిక సంఘం నిధులు అధిక మొత్తంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు ఖర్చు చూపించారు. తాగునీటి సరఫరా మోటార్లు ఎప్పుడూ మరమతులకు గురయ్యాయని చెబుతూ పంచాయతీలు రిపేర్ల ఖర్చును చూపుతూ బిల్లులు పెట్టారనే ఆరోపణలు వెలువడ్డాయి. నిబంధనల ప్రకారం ప్రతి నాలుగు మోటర్లు కలిగిన గ్రామపంచాయతీ ఒక స్టాండ్ బై మోటార్ ను అందుబాటులో ఉంచుకోవాలి. అది కూడా ఎప్పుడు రిపేర్లలోని ఉంటుందని పలు గ్రామాల ప్రజలు పేర్కొంటున్నారు. మోటార్లు ఎండకు ఎండి, వర్షానికి తడిసి, పంపు ఆపరేటర్ల నిర్వహణ లోపంతో, ప్రకృతి వైపరీత్యాల సమయంలో వర్షాల నుండి రక్షణ లేక తరచూ రిపేర్లకు గురవుతున్నాయి. మోటార్ల రిపేర్లు ఖర్చు మండల వ్యాప్తంగా చూస్తే లక్షల్లో కనిపిస్తోంది.రిపేర్లు చేసిన మోటారు ఎన్ని రోజులు పనిచేస్తుందన్న పరిశీలన పంచాయతీ కార్యదర్శులు చేయడం లేదు. రిపేరు చేసిన మోటారు ఎన్ని రోజులు పనిచేస్తుందన్న సమాచారం ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శి లాగ్ బుక్ లో నమోదు చేయాల్సి ఉంది. గత ఐదేళ్లుగా ఈ ప్రక్రియ సక్రమంగా సాగలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఈ ప్రక్రియలో మార్పు రాలేదని గ్రామస్తులు వ్యాఖ్యానిస్తున్నారు. వీటిని తనిఖీ చేయాల్సిన ప్రస్తుత డిప్యూటీ ఎంపీడీవోలు తూతూ మంత్రంగా గ్రామ పంచాయతీలను సందర్శిస్తున్నారే తప్పా వారి గ్రామ పంచాయతీల సందర్శనలో తాగునీటి సరఫరా మోటార్ల పనితీరు, నిర్వహణ వ్యయం, లాగ్ బుక్ రికార్డులను గత ఆరేళ్ల నుంచి లాగ్ బుక్ లో నమోదు చేయని విషయాన్ని పరిశీలించకుండా తమ టూర్ డైరీలో గ్రామ పంచాయతీని సందర్శించినట్లు మాత్రమే నమోదు చేస్తున్నారని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. సంబంధిత అధికారులు పరిశీలించి మోటార్ల నిర్వహణను మెరుగుపరచాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## నిర్వాసితులకు పునరావాసం తాడ్వాయి మాత్రమే...



**కూనవరం,పెన్ పవర్,డిసెంబర్ 4.**ఆంధ్ర రాష్ట్రానికి జీవనాడి అయినటువంటి పోలవరం ప్రాజెక్టుకు సర్వం త్యాగం చేస్తున్న నిర్వాసితులకు పునరావాసం పై మండల తాసిల్దార్ ధర్మేంద్ర అధ్యక్షతన గ్రామసభను నిర్వహించారు.తాసిల్దార్ కార్యాలయం నందు నిర్వాసితులకు పునరావాసం పై ఉన్న అపోహలను తాసిల్దార్ నివృత్తి చేశారు.ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ మండలంలో ఉన్న గిరిజనేతరులైన నిర్వాసితులకు తాడ్వాయి తప్ప పునరావాసం మరె ఎక్కడ లేదని కుండబద్దలు కొట్టినట్లు చెప్పారు.బయటి వ్యక్తులు ఎవరేమి చెప్పినా నమ్మవద్దని అపోహలు ఉంటే తాసిల్దార్ కార్యాలయం వద్దకు వచ్చి నివృత్తి చేసుకోవచ్చునని గ్రామసభలో తెలిపారు.2027 కల్లా 41.15 కాంటూరు లో ఉన్న గ్రామాలను పునరావాస కేంద్రాలకు తరలించడం జరుగుతుందని తెలిపారు.90 శాతం నిర్వాసితులు తాడ్వాయి ఆమోదమేనని తెలిపారని సభలో అన్నారు.ఈనెల 30 తారీకు కల్లా పూర్తి స్ట్రక్చర్ వేల్యూషన్ వారి వారి అన్నారుఖాతాలో జమ అవుతాయని,ఎవరు ఆందోళన చెందవద్దని అన్నారు.గ్రామసభలో నిర్వాసితులు మాట్లాడుతూ 2013 భూ సేకరణ చట్ట ప్రకారం ఆర్ అండ్ ఆర్ 10 లక్షలు,గృహ నిర్మాణానికి 5 లక్షలు,ప్రభుత్వం ఇస్తున్న స్థలానికి ఐదు లక్షలు ఇవ్వాలని గ్రామసభలో కోరారు.ప్రభుత్వం ప్రకటించిన లక్ష రూపాయలకు ఎక్కడ ఇంటి స్థలం రాదని,ఇంటి నిర్మాణానికి 2.85 లక్షలకి ఇంటి నిర్మాణం జరగదని మా త్యాగాన్ని ఇప్పటికైనా గుర్తించి
మేము కోరిన విధంగా ఇస్తే నిర్వాసితులకు కొంచమైనా న్యాయం చేసిన వారు అవుతారని అన్నారు.ఇప్పుడు ఎలా కలిసిమెలిసి ఉన్నామో మా అందరికీ తాడ్వాయిలో ఒకే చోట స్థలం కేటాయించి,పునరావాస కేంద్రాలను నిర్మించి ఇవ్వాలని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ హేమంత్ గాంధీ,వైస్ ఎంపీపీ బండారు సాంబశివరావు, బారపాటి ప్రకాష్,ఆవుల మర్యాద దాసు,లంబు శ్రీనివాసు,తలగాని నాగరాజు,దాసరి నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## పొలంబడి కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి.



వ్యవసాయ శాఖ ఏ డి ఏ,ఎన్ దైవకుమార్

**కిర్లంపూడి, పెన్ పవర్, డిసెంబర్ 4:** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పొలంబడి కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని పెద్దాపురం వ్యవసాయ శాఖ ఏ డి ఏ, ఎన్ దైవకుమార్ పిలుపునిచ్చారు. గురువారం కిర్లంపూడి మండలం ముకొల్లు గ్రామంలో మండల వ్యవసాయ శాఖ అధికారిని నాగం సుధామాధురి ఆధ్వర్యంలో పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏ డి ఏ, ఎన్ దైవకుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట సీజన్ కాలంలో ప్రభుత్వం 14 వారాలపాటు ఎంతో ప్రతిష్టాత్మకమైన నిర్వహిస్తున్న పొలంబడి కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది అందిస్తున్న పలు సలహాలు, సూచనలు పాటించి తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించడమే కాకుండా, ఆరోగ్యవంతమైన పంటలు పండించాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో పొలంబడి రైతులతో పాటు గ్రామ వ్యవసాయ సహాయకురాలు దేవి ప్రసన్న పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

## కోరుకొండలో ఉచిత హోమియో వైద్య శిబిరం..

ప్రారంభించిన ఎమ్మెల్సీ సోము వీర్రాజు..



**కోరుకొండ, పెన్ పవర్, డిసెంబర్ 4:** కోరుకొండ గ్రామంలో రెడ్డె పంతుల సత్రంలో ఉచిత హోమియో వైద్య శిబిరాన్ని ఎమ్మెల్సీ సోము వీర్రాజు చేతుల మీదుగా ప్రారంభించారు. గురువారం ఉదయం మాస్టర్ ఇ.కే ఆధ్యాత్మిక సేవ సంస్థ గ్రామ సేవ యజ్ఞం మహోత్సవాలు సందర్భంగా భారతీయ జనతా పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కోరుకొండ చుట్టుపక్కల గ్రామ ప్రజలకు హోమియోపతి వైద్యం పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ సోము వీర్రాజు వైద్యులచే వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు ఏపీఆర్ చౌదరి, జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర, మండల అధ్యక్షులు అడపా సుధీర్ కుమార్, మోడీ సత్తిబాబు, భారతీయ జనతా పార్టీ మహిళా అధ్యక్షురాలు మద్దిపాటి రజిని, తగరంపూడి గణపతి, పచారి నరసింహమూర్తి, పెనకేటి రాంబాబు, శ్రీ రమణి, గ్రామ సర్పంచ్ కరి లక్ష్మీ సరోజ గణేశులు, ఆకుల శివ, జనసేన పార్టీ గౌరవ అధ్యక్షులు బదిరెడ్డి దొర తదితరులు పాల్గొన్నారు.

## ఐవిఎఫ్ ఆధ్వర్యంలో మెగా హోమియో మెడికల్ క్యాంపు



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, డిసెంబర్ 04.**తాడేపల్లిగూడెం రూరల్ మండలం కొత్తూరు గ్రామంలో ఐవిఎఫ్ రాష్ట్ర యువజన సంఘ సహాయ కార్యదర్శి రాంపండు ఆధ్వర్యంలో మెగా హోమియోపతి మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఆకుల శ్రీరాములు హోమియో మెడికల్ కళాశాల ఆధ్వర్యంలో సుమారు 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి సంబంధించిన మందులను ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమాన్ని ఐవిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కోన శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా విచ్చేసి మెడికల్ క్యాంపును ప్రారంభించారు. ఆరోగ్యమే మహాభాగ్యం అంటారు ఐ.వి.ఎఫ్ ఆధ్వర్యంలో ఆరోగ్యం పట్ల చేస్తున్న సేవా కార్యక్రమాలను కోన శ్రీనివాస్ అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వాసవి పెయింట్ అధినేత పెనుగొండ శ్రీనివాస్, పేరూరి కాశయ్య, చలంచర్ల హరిప్రసాద్, గుప్తా, బోగవిల్లి రమేష్, పలువురు ఐవిఎఫ్ నాయకులు పాల్గొన్నారు. కొత్తూరు గ్రామ అధ్యక్షులు కొడవల్లి హనుమంతరావు వారి బృందం ఎంతగానో సహకరించారని నిర్వాహకులు తెలియజేశారు. హోమియోపతి ఆసుపత్రి ప్రొఫెసర్ సాయిరాం మాట్లాడుతూ యాజమాన్యంతో మాట్లాడి ప్రతి 15 రోజులకు కొత్తూరు గ్రామంలో నిర్వహించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రోగులకు చక్కర వ్యాధి, రక్త ప్రసరణ కు సంబంధించిన పరీక్షలు నిర్వహించి రోగులందరికీ గ్లూకోజ్, ఓఆర్ఎస్, పళ్ళు అందజేశారు. ముందుగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైద్య పరీక్షలకు వచ్చే ప్రజలకు ఏ విధమైన అసౌకర్యం కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నారు.

## గర్ల్స్ చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ గా డి. శాంతమతి...



**అడ్డతీగల, పెన్ పవర్, డిసెంబర్04:** అడ్డతీగల బాలికల ఉన్నత పాఠశాలలో గెజిటెడ్ హెడ్మాస్టర్ గా పని చేయుచున్న డి. శాంతమతి ని రంపచోడవరం పిఎంఆర్సి గర్ల్ చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ గా నియమించారు. ఈమె గతం లో అడ్డతీగల బాలుర హాస్టల్ మరియు సోములగూడెం, సింగంపల్లి ఆశ్రమ ఉన్నత పాఠశాల ల యందు ప్రధానోపాధ్యాయురాలుగా సేవాలాందించారు. 2022 జూన్ నుండి అడ్డతీగల బాలికల ఉన్నత పాఠశాల యందు ప్రధాన ఉపాధ్యాయురాలు గా పని చేస్తూ తల్లితండ్రులు మన్ననలు పొందారు.

రంపచోడవరం పీ ఎం ఆర్సి పునర్ నిర్మాణం లో భాగంగా నోటిఫికేషన్ ఇచ్చి శాంతిమతిని ఏంపిక చేసారు,

బుధవారం పాఠశాల సిబ్బంది, విద్యార్థులు శాంతమతికి వీడ్కోలు పలికారు. బుధవారం విధులు నుండి విధుల శాంతమతి రిలీవ్ అయ్యారు , రంపచోడవరం పి ఎం ఆర్ సి లో డిప్యూటీ డైరెక్టర్ కి రిపోర్ట్ చేసిన అనంతరం బాధ్యతలు స్వీకరించనున్నారు.

## అడ్డతీగలలో కొణిజేటి. రోశయ్య నాలుగో వర్ధంతి సందర్భంగా ఘన నివాళి...



**అడ్డతీగల,పెన్ పవర్, డిసెంబర్ 04:** అడ్డతీగల స్థానిక గాంధీ సెంటర్లో రాష్ట్ర కాంగ్రెస్ కార్యదర్శి మరియు పిసిసి డెలిగేట్ దంగేటి. సత్తిబాబు ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్ బహుముఖ ప్రజ్ఞాశాలి కొణిజేటి. రోశయ్య నాలుగోవ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దంగేటి. సత్తిబాబు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో మొదటి ఎమ్మెల్యేగా, మంత్రిగా, ఆర్థిక శాఖ మంత్రి గా అలాగే కాంగ్రెస్ పార్టీ పరంగా ఎన్నో పదవులు అలంకరించిన మహా మేధావి అని దంగేటి అన్నారు. రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్జాల్ని చేసి ఘన నివాళులర్పించారు. ఆయన కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని పలువురు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, స్కూల్ పిల్లలు పాల్గొని నివాళు లర్పించారు.

# అరుగులను లో శ్రీ భక్త ఆంజనేయ స్వామి కి లక్ష అరటి పండ్లు పూజా.

★ ఘనంగా శ్రీ హనుమాన్ వ్రత మహోత్సవం.

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, డిసెంబర్ 04.** పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం మండలం లో అనుగోలను శ్రీ భక్తుబిఅంజినేయ స్వామివారి ఆలయం లో ఎన్ డి కె బ్రదర్స్ లో అధ్యర్యం లో శ్రీ హనుమాన్ వ్రత మహోత్సవం, ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుండి సీతనగరం వాస్తవ్యులు చిట్టిబాబు సిద్ధాంతి ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు గోదావరి సీతారామశర్మ,కుమారులు పర్యవేక్షణలో నూకల బులియ్య శ్రీమతి ఆనంతలక్ష్మి ,పడల మధు శ్రీమతి డ్రా దుర్గ దంపతులచే కలిసీరాధాన తో ప్రారంభించి విగ్నేశ్వర పూజ,పుణ్య హావచన,రక్షబంధన్, పంచగావ్య ప్రయసం, ఋకృత్వరుణ, మండపరాధన, సీతా రామ లక్ష్మణ సపరివార సమేత పంచముఖ ఆంజనేయస్వామి ఆరాధన, సప్త ఋషి, ఏకాదశ రుద్రులు ద్వాదశ ఆదిత్యత వాగేర్ ,సంపూర్ణ సుందరకాండ పారాయణం, స్వామి వివిధ బరకాల పండ్లు, ద్రవ్యాలతో అభిషేకం పూజలు నిర్వహించారు.సుందరకాండ హెూమం వంటి పూజలు నూకల ధనకృష్ణ దంపతులచే జరిపించారు.అంతరం శ్రీ భక్తఆంజనేయ స్వామి వారికి అతి ఇష్టంఅయిన అరటిపండ్లు అయినవంటివి లక్ష కదళ ఫలములతో (లక్ష అరటిపండ్లు) తో స్వామి వారికి పూజలు నిర్వహించారు. అనంతరం పూర్ణహుతి చేసి స్వామివారి పూజలు ముగించారు. ప్రజలు అందరూ మనోభ్రిస్టత తిరుటకొరకు, విద్య ,వైద్య ఉద్యోగ, వ్యవసాయం,కళ్యాణ,సంతాన సమస్త దోషాలు పోవుటకు ఈ పూజలు చేయటం వల్ల ఎంతో పుణ్యం అని అన్నారు. ఈ పూజా లలో 50 జంటలు, భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ డి కె బ్రదర్స్, స్టాఫ్, భక్తులు పాల్గొన్నారు.



## వైస్ ఎంపీపీ నిధులతో మంచినీటి బోరు





**కూనవరం,పెన్ పవర్,డిసెంబర్ 4.** మండల కేంద్రంలోని వైస్ ఎంపీపీ నిధులతో లేలవాయి ముత్యాలమ్మ గుడి వద్ద చేతిపంపుకు వైస్ ఎంపీపీ బండారు సాంబశివరావు, సర్పంచ్ హేమంత్ గాంధీ కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ,సర్పంచ్ మాట్లాడుతూ మంచి నీటి సమస్య ప్రజలకు ఉండకూడదని సుమారు లక్ష రూపాయలు నిధులతో పనులను ప్రారంభించామని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన వార్డ్ నెంబర్ పండు,మెకానిక్ వెంకన్న,రాంబాబు,గణేష్,శ్రీరామ్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే



**జీలుగుమిల్లి, పెన్ పవర్, డిసెంబర్ 4 :** తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు దర్శించుకున్నారు గురువారం ఉదయం శ్రీ వైకుంఠ ద్వారం ద్వారా స్వామివారి మూలవిరాట్ దర్శనం పొందారు. నియోజకవర్గ ప్రజలు సంక్షేమం, పంటలు, అభివృద్ధి పై ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థాన పండితులు ఎమ్మెల్యే బాలరాజు కి తీర్థ ప్రసాదాలు, శేష వస్త్రాలు అందజేశారు.

## పంచాయతీ రాజ్ వ్యవస్థలో పెను మార్పులు తెచ్చిన కూటమి ప్రభుత్వం



శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, డిసెంబర్ 04.** పంచాయతీ రాజ్ వ్యవస్థలో పెను మార్పులు తీసుకువచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని, పల్లెటూరులో పట్టుకొమ్మలుగా రాష్ట్రాన్ని సుభిక్షంగా ఉంచేందుకు ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు మరియు పంచాయతీ రాజ్ శాఖామాత్యులు కొణిదల పవన్ కళ్యాణ్ ఈ రోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 77 డివిజనల్ డెవలప్ మెంట్ అధికారి వారి కార్యాలయాలను ప్రారంభిస్తున్న కార్యక్రమం లో భాగంగా

తాడేపల్లిగూడెం రూరల్ మండలం, పెద్ద తాడేపల్లి గ్రామంలోనూతనంగా నిర్మించిన తాడేపల్లిగూడెం డివిజనల్ డెవలప్ మెంట్ అధికారి వారి కార్యాలయాన్ని ప్రారంభించిన తాడేపల్లిగూడెం శాసనసభ్యులు

బొలిశెట్టి శ్రీనివాస్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టరేట్ స్థాయిలో ప్రజల వద్దకు పరిపాలన తెచ్చేందుకై నేడు పంచాయతీరాజ్ వ్యవస్థలో నెలకొల్పిన డివిజనల్ డెవలప్ మెంట్ అధికారి వారి కార్యాలయాలు పల్లెటూరులకు పట్టుకొమ్మలుగా నిలుస్తాయని ఆయన అన్నారు.

## అధునాతన సాంకేతికతల సాయంతో నీటిని శుద్ధి చేయవచ్చు

లింకోపింగ్ విశ్వ విద్యాలయం సహాయ ఆచార్యులు డాక్టర్ దుర్గా శంకర్



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, డిసెంబర్04.** అధునాతన సాంకేతికతల సాయంతో శుద్ధి చేసిన నీటిని ప్రజలకు అందించవచ్చని లింకోపింగ్ విశ్వవిద్యాలయం ( స్వీడన్) సహాయ ఆచార్యులు డాక్టర్ దుర్గా శంకర్ వావిలపల్లి సూచించారు. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆంధ్రప్రదేశ్ (ఏపీ నిట్)లోని మెటలర్జికల్ అండ్ మెటీరియల్స్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో నీటి శుద్ధీకరణకు స్థిరమైన సాంకేతికతలు, భవిష్యత్తు కోసం అధునాతన పదార్థాలను ఉపయోగించటం అనే అంశంపై గురువారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మెటలర్జికల్ అండ్ మెటీరియల్స్ ఇంజనీరింగ్ ఇంచార్జ్ విభాగాధిపతి డాక్టర్ సంతోష్ కుమార్ బెహర అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథి డాక్టర్ దుర్గా శంకర్ మాట్లాడుతూ పరిశుభ్రమైన నీరు ఆరోగ్యానికి ఎంతో ముఖ్యమని, కలుషిత నీటిని తాగితే అనారోగ్యానికి గురయ్యే ప్రమాదాలున్నాయని చెప్పారు. తాగునీటి వనరులు కలుషితం కాకుండా చూసుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పరిశ్రమలు, ఆసుపత్రుల నుంచి వెలువడే వ్యర్థాలు, మలినాలలో విషపూరితమైన పదార్థాలు ఉంటాయని, అవి నీటిలో చేరితే ఆ జలాలు కలుషితమవుతాయని తెలిపారు. ఫోటో కాటలిసేస్, నానో టెక్నాలజీ వంటి అధునాతన టెక్నాలజీల సాయంతో నీటిని శుద్ధి చేస్తే విషపూరితమైన వ్యర్థాలు, మలినాలు సైతం తొలగిపోతాయని చెప్పారు. ప్రజల ఆరోగ్య రక్షణకు పరిశుభ్రమైన, సురక్షితమైన తాగునీటిని అందించేందుకు ఈ నూతన సాంకేతికతలు ఎంతగానో దోహదపడతాయని వివరించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఆచార్యులు డాక్టర్ సంతోష్ కుమార్ బేహర మాట్లాడుతూ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. అనంతరం డాక్టర్ దుర్గా శంకర్ ను, ఆచార్యులు జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆచార్యులు డాక్టర్ ఆర్ సునీల్ కుమార్, డాక్టర్ జి.రాజేంద్రప్రసాద్, డాక్టర్ ఎస్.రాథోడ్, డాక్టర్ వి.వి.సత్యప్రసాద్, డాక్టర్ అల్లంశెట్టి శ్రీకాంత్, డాక్టర్ కృష్ణమూర్తి, డాక్టర్ తపస్, డాక్టర్ వినోత్ కుమార్ రాజా తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కాలేజీ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ



**కూనవరం,పెన్ పవర్,డిసెంబర్ 4.** ప్రభుత్వ కాలేజీ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ మండల కేంద్రంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నాగులపల్లి ధనలక్ష్మి,ఎమ్మెల్సీ అనంత బాబుఆదేశాల మేరకు కోటి సంతకాల కార్యక్రమంతో నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు ఆవులు మరియదాసు,ఆలూరు కోటేశ్వరరావు,జడ్పిటి గుజ విజయబాబు ప్రసంగిస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో ఎన్నో మెడికల్ కాలేజీలు తీసుకొచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందని,ప్రతి ఒక్కపేద విద్యార్థి ముఖంలో చిరునవ్వు చూడాలని చదువు పేద విద్యార్థికి భారం కాకూడదని ఎన్నో స్కాలర్షిప్లు ఉన్నతమైన విద్య ప్రమాణాలు రూపొందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కొమ్మాని అనంతలక్ష్మి,దీకొండ గంగాధర్ రావు,పునుగుపాటి భర్త మూర్తి,కొండల రావు, భక్తుల వెంకటేష్,ఆరవ దివాకర్ రావు,చామంతుల వెంకన్న, చెముడు పోయిన మధు,పారి హనుమంతరావు,కట్ట బోయిన వెంకన్న,ఊలూరి సాయిబాబు, వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అర్హులైన వికలాంగులకు రూ 15 వేలు పెన్షన్ మంజూరు చేయాలి...

★ సొంత ఖర్చులతో వికలాంగులకు వసతుల ఏర్పాటుచేసిన ఎమ్మెల్యే
★ బొలిశెట్టి శ్రీనివాస్



**తాడేపల్లిగూడెం,పెన్ పవర్, డిసెంబర్ 04:** తమ కాళ్ళ మీద తాము నిలబడలేని నూరు శాతం వికలాంగులను ప్రభుత్వం గుర్తించి పూర్తిస్థాయిలో పెన్షన్ మంజూరు చేయాలని రాష్ట్ర తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు.

తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో 100% మానసిక మరియు శారీరిక వికలాంగత్వంతో బాధపడుతున్న వికలాంగులకు 15 వేల రూపాయల వికలాంగ పెన్షన్ మంజూరు కొరకు

రాష్ట్రస్థాయి, జిల్లాస్థాయి మరియు మండల స్థాయి డాక్టర్స్ తో మరియు మెడికల్ బోర్డు అధికారులతో మాట్లాడి ఏలూరు మెడికల్ బోర్డు వారిచే వెరిఫికేషన్ నిమిత్తం

తన సొంత డబ్బులతో రవాణ మరియు భోజన ఏర్పాట్లు చేయించడమే కాకుండా, సదరు వికలాంగులను నాలుగు అంబులెన్సులలో ఏలూరు పంపించిన ప్రభుత్వ విప్ మరియు తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్. ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ హయాంలో అర్హులైన ప్రతి పేదవానికి న్యాయం జరుగుతుందని అన్నారు.

## ఘనంగా రోశయ్య వర్ధంతి వేడుకలు



**జగ్గంపేట, పెన్ పవర్, డిసెంబర్ 4:** స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు, మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య 4వ వర్ధంతి వేడుకలు జగ్గంపేట ఆర్యవైశ్య సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్, జగ్గంపేట ఆర్యవైశ్య సేవా సంఘం అధ్యక్షులు కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు), జగ్గంపేట ఎంపీపీ అత్తులూరి నాగబాబు ముఖ్యఅతిథిలుగా హాజరై రోశయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొత్త కొండబాబు మాట్లాడుతూ ఆర్యవైశ్య కులంలో పుట్టి ఉమ్మడిఆంధ్ర రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఏకైక వ్యక్తి కీర్తిశేషులు రోశయ్య అని, ఆయన గవర్నర్ గా కూడా సేవలు అందించారని ఆయన ఏ పదవి చేపడితే ఆ పదవికి ఎంతో వన్నె తెచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ గవర్నర్ మానేపల్లి బంగార్రాజు, బొండా నూకబాబు, కొత్త శ్రీరామకృష్ణ (రాము), చిత్రపు బాబు, బొండా వీర సత్య,వి. నాగసత్య, బొండాడ జగన్, పాబోలు స్వామి, కంచర్ల బాబు తదితరులు పాల్గొన్నారు.

## నిప్పుల గుండం తొక్కిన భవానీభక్తులు

### ర్యాలి వాగ్దేవి అమ్మవారి ఆలయంలో ఆధ్యాత్మిక ఉత్సవం సందడి



**ఆత్రేయపురం పెన్ పవర్ డిశంబర్4:** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలో భక్తి సందడి అనూహ్యంగా అలుముకుంది. గ్రామ దేవత వాగ్దేవి అమ్మవారి ఆలయంలో ప్రతి ఏడాది జరుగే సంప్రదాయ నిప్పుల గుండం కార్యక్రమం బుధవారం రాత్రి భక్తి వైభవంతో సాగింది. నామాల బూరయ్య గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ నిప్పుల గుండం తొక్కే ఘట్టానికి సుమారు వందమంది భవానీ మాల ధరించిన భక్తులు పాల్గొన్నారు. మంత్రోచ్ఛరణలు, భక్తి గీతాలతో వాతావరణం ఆధ్యాత్మిక భావనతో నిండిపోయింది. పొగలు ఎగిసే వేడెక్కిన నిప్పుల గుండాన్ని భక్తులు ధైర్యంగా, నమ్మకంతో తొక్కుతూ అమ్మవారి ఆశీస్సులు పొందారు. తమ దీక్షలో ఉన్న నిబద్ధత, విశ్వాసాన్ని చూపిస్తూ భక్తులు ఒక్కొక్కరుగా నిప్పుల మీద నడుస్తుండగా అక్కడి జనాలు జైభవానీ నినాదాలతో ఉత్సాహాన్ని రెట్టింపు చేశారు. ర్యాలి, అంకంపాలెం, నార్కెడిమిల్లి, గోకవరం, నార్తుకోనసీమ ప్రాంతాల నుంచి భారీగా భక్తులు తరలివచ్చి ఈ దైవోత్సవానికి సాక్షులయ్యారు. కార్యక్రమ స్థలం వద్ద పోలీసుల సహకారంతో ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టగా, గ్రామ పెద్దలు, యువకులు నిర్వాహణలో భాగస్వాములయ్యారు.

భక్తుల పాదయాత్రలు, భజనలు, ఆలయ ప్రాంగణంలో వెలసిన దీపాలంకరణ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అమ్మవారి ఆశీస్సులతో గ్రామం మొత్తానికి శాంతి, శ్రేయోభివృద్ధులు కలగాలని భక్తులు కోరుకున్నారు.

## కోటిపల్లిలో హనుమాన్ వ్రత పూజలు.



**కె గంగవరం పెన్ పవర్ డిసెంబర్ 4:** కే గంగవరం మండలం కోటిపల్లి గ్రామంలో మార్కెట్ సెంటర్లో శ్రీ సువర్చలా సమేత ఆంజనేయ స్వామి వారి ఆలయంలో పప్పుల మసేను వెంకన్న (రేవు శ్రీను) బుధవారం స్వామివారికి ప్రత్యేక పూజలు,పాలాభిషేకం, తమలపత్రి, సింధూర పూజ, లక్ష్మీ గణపతి హెూమం నీరాజనం మంత్ర పుష్పం నిర్వహించారు. భక్తుల అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో గవరరాజు, భద్రరావు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 13 న జాతీయ లోక్ అదాలత్

జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 4** ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా వ్యాప్తంగా ఈనెల 13వ తేదీన జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు జాతీయ న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ , జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత గురువారం తెలిపారు. గురువారం జిల్లా కోర్టు ఆవరణలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ, న్యాయవ్యవస్థ అందరికి చేరేలా, వేగవంతమైన న్యాయం అందేలా దేశవ్యాప్తంగా లోక్ అదాలత్ లు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. లోక్ అదాలత్ లో రాజీపడ్డదగ్గ క్రిమినల్ కేసులు, సివిల్, కుటుంబ వివాదాలు, చెక్కు బౌన్స్ కేసులు, రోడ్డు ప్రమాద పరిహార దావాలు, బ్యాంకు కేసులు, విద్యుత్ , ఇతర ప్రీ-లిటిగేషన్ కేసులు తదితర వివాదాలను తక్కువ సమయంలో తక్కువ వ్యయంతో పరిష్కరించుకోవచ్చని సూచించారు. కేసులు ఉన్న ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని పరస్పరం రాజీపడి తమ సమస్యలను ముగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి చైర్మన్ ఆదేశానుసారం తూర్పు గోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సమన్వయంతో ఈ కార్యక్రమం నిర్వహించచన్న దన్నారు. జిల్లాలోని అన్ని కోర్టుల్లో ఒకేసారి లోక్ అదాలత్ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తిచేసినట్లు అధికారులు తెలిపారు.

# రేపు జె.కొత్తూరు కనకదుర్గమ్మ జాతర



**జగ్గంపేట, పెన్ పవర్, డిసెంబర్ 4:** స్థానిక రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో జగ్గంపేట మండలం జె.కొత్తూరు గ్రామదేవత కనకదుర్గ అమ్మవారి 40వ జాతర మహోత్సవాలకు హాజరు కావాలని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకి ఆలయ కమిటీ చైర్మన్ నకిరెడ్డి శివ, గ్రామ అఖిలపక్ష నాయకులు ఆహ్వాన పత్రం అందించారు. ఈ సందర్భంగా చైర్మన్ శివ మాట్లాడుతూ డిసెంబర్ 6వ తేదీ శనివారం రాత్రి 7 గంటల నుండి అమ్మవారి ఆలయం వద్ద వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, జానపద నృత్య ప్రదర్శనలతో కనులు మిరిమిట్లు గొలిపే బాణాసంచా కాల్పులతో విద్యుత్ దీపాలంకరణతో అతి వైభవంగా అమ్మవారి జాతర జరిపించబడుతుందన్నారు. 7వ తేదీ ఆదివారం ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు అమ్మవారి ఆలయం వద్ద అతి వైభవంగా తీర్థం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి అధ్యక్షులు చింతల కన్నారావు, సర్పంచ్ నకిరెడ్డి నాగేశ్వరరావు, ఎంపీటీసీ మడగల పెద్దకాపు, కేశిరెడ్డి శ్రీను, గంటా ఫకీర్, బద్ది సురేష్, మండల టిడిపి మహిళా అధ్యక్షురాలు నకిరెడ్డి సూర్యవతి, నరిసే కృష్ణార్జున, అడపా తాతాజీ, అడపా అబ్బాయి, దంటా కామరాజు, చల్ల బాబి తదితరులు పాల్గొన్నారు.

# కాట్రావులపల్లిలో దత్త జయంతి



**జగ్గంపేట, పెన్ పవర్, డిసెంబర్ 4:** మండలంలో కాట్రావులపల్లి గ్రామంలో శ్రీ షిరిడి సాయి దత్తాత్రేయ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో గురువారం దత్త జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దాపురం గురువు శ్రీ మల్లికార్జున స్వామి వారు దత్తాత్రేయ స్వామికి అభిషేకాలు, పూజ దత్త నామస్మరణ చేశారు. ఈ కార్యక్రమంలో తమ్మన వెంకట సురేష్, విజయ, తమ్మన విశ్వనాథ భూతి, పద్మ దంపతులు పాల్గొన్నారు. అనంతరం స్వామివారి ఆధ్వర్యంలో జరిగిన హనుమాన్ చాలీసా పారాయణంలో బాదం నందిని లక్ష్మి మహిళా భక్త బృందం వారు పాల్గొన్నారు. ఆలయ కమిటీ శివకోటి వెంకటరావు, తమ్మన దత్తాత్రేయ, కూచిపూడి నాగేశ్వరరావు, మార్ని సత్తిబాబు, పాలచర్ల నాగేశ్వరరావు పర్యవేక్షణలో నిర్వహించారు.

# తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను పరామర్శ ఆర్థిక సహాయం..

- తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్,రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి..



**కోరుకొండ, పెన్ పవర్, డిసెంబర్ 4:** కోరుకొండ మండలం నరసాపురం గ్రామంలో గురువారం సాయంత్రం అనారోగ్యానికి గురైన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్,రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి పరామర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో గుత్తుల దుర్గారావుకు కాలు తీసేయడంతో ఆయనను పరామర్శించి ఐదు వేలు రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగపట్నం సొసైటీ చైర్మన్ అడపా వీరబాబు, బూరుగుపూడి సొసైటీ చైర్మన్ కంటే కేశవరావు, రాజానగరం నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షుడు పుప్పాల వెంకటరత్నం, నరసాపురం గ్రామ ప్రెసిడెంట్ గుర్రం ఈశ్వరుడు, ఎంపీటీసీ పీత శ్రీను, పెదపాటి భీమరాజు, దొంగల సూర్యచంద్ర, కోర్పు రాయుడు, ఏంగ్రి జేమ్స్, కోర్పు రాజేష్, మంచూరి రమణ, నేలపాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నేడు అభివృద్ధి కార్యక్రమాలపై మండల స్పెషల్ ఆఫీసర్ సమావేశం



**వై రామవరం, పెన్ పవర్, డిసెంబర్ 4:** మండలంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై శుక్రవారం మధ్యాహ్నం 1:30 నిమిషాలకు మండల స్పెషల్ ఆఫీసర్ సమావేశం నిర్వహిస్తారని మండల స్థాయి అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలని ఎంపీడీవో కే.బాపన్న దొర ఒక ప్రకటనలో తెలిపారు.

హౌసింగ్ నిర్మాణాలపై, ఐ హెచ్ హెచ్ ఎల్ నిర్మాణాలు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలపై సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. హౌసింగ్, ఆర్డబ్ల్యూఎస్,ఏపిఎం వెలుగు, ఏపీఓలు ఎంజిఎన్ఆర్ఇజిఎస్, డిప్యూటీ ఎంపీడీవో ఏబీఎఫ్ నీటి ఆయోగ్ పంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్స్, అందరూ ఇ ఏ లు హాజరు కావాలన్నారు.

# అసంక్రమిక వ్యాధుల నివారణకు కొత్త కమ్యూనిటీ శిక్షణ

- డి ఎమ్ హెచ్ వో డా కె. వెంకటేశ్వర రావు




**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 4 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ నేషనల్ హెల్త్ మిషన్ ఆధ్వర్యంలో, యు ఎస్ ఎయిడ్ ఇన్నోవేషన్ ఫౌండేషన్‌తో భాగస్వామ్యం ద్వారా నూరా హెల్త్, ఎక్యూట్ సాంకేతిక సహకారంతో తూర్పు గోదావరి జిల్లాలో అసంక్రమిక వ్యాధుల కోసం పాల్గొనడం, నేర్చుకోవడం చర్య తీసుకోవడం అనే వినూత్న కమ్యూనిటీ కార్యక్రమాన్ని ఆరంభించడం జరిగినట్లు జిల్లా వైద్య , ఆరోగ్య అధికారి డా. కె. వెంకటేశ్వరరావు తెలిపారు. గురువారం స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలోని ప్రవేటు సమావేశ మందిరంలో జిల్లా ఎన్‌సీడీ కార్యక్రమ అధికారి డా. హరి చంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో నూరా హెల్త్ రాష్ట్ర జిల్లా బృందాలైన డా. రేష్మా, డా. సందీప్, డా. హేమంత్, డా. కార్తిక్ తదితరులు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రధానంగా హైపర్‌టెన్షన్, డయాబెటిస్, నోరు, రొమ్ము, గర్భాశయ క్యాన్సర్ వంటి ప్రధాన అసంక్రమిక వ్యాధులను సమాజం స్థాయి నుండి ఎదుర్కొనే లక్ష్యంతో రూపొందించబడిందన్నారు. స్థానిక ఆరోగ్య సమస్యలను ప్రజలే గుర్తించి, ప్రమాద కారకాలను అరికట్టేందుకు అవసరమైన వ్యూహాలను సమాజంలో అమలు చేసేలా సాధికారత కల్పించడం ఈ మోడల్ ప్రత్యేకత అని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా, జిల్లా వ్యాప్తంగా వైద్యాధికారులు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లకు రెండు రోజుల శిక్షణ అందించగా, అనంతరం 36 ఆశాలకు నాలుగు రోజుల ప్రత్యేక శిక్షణ ఇచ్చామన్నారు. ఈ శిక్షణలను జిల్లా ఆరోగ్య శాఖ బృందం నూరా హెల్త్ బృందం సహకారంతో సమర్థవంతంగా నిర్వహించా మన్నారు. భవిష్యత్తులో ఈ కమ్యూనిటీ ఆధారిత అవగాహన –నివారణ చర్యలను ప్రతి గ్రామ స్థాయిలో విస్తరించేందుకు చర్యలు కొనసాగు తున్నాయని హరిశ్చంద్ర ప్రసాద్ తెలిపారు.

# దేవోక్తి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కృత్రిమ అవయవాలు అందజేత



**తాళ్లపూడి, పెన్ పవర్, డిసెంబర్ 4:** అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా విజయవాడలోని సుదీక్షన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వందమంది దివ్యాంగులకు జైపూర్ లెగ్స్, కాలిపర్స్ ఇవ్వడం జరిగింది. సుదిక్షన్ ఫౌండేషన్ వారి సహకారంతో దేవోక్తి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉభయ గోదావరి జిల్లాలకు, ఇతర జిల్లాలకు చెందిన, 20 మంది దివ్యాంగులకు జైపూర్ లెగ్స్ ఇప్పించడం జరిగింది. కొవ్వూరు నుండి విజయవాడ వెల్లి రావడానికి ప్రయాణ ఖర్చుల నిమిత్తము ఆర్థిక సహాయం అందించిన దాతలు తాళ్లపూడి మంగన్న సర్జికల్ అండ్ మెటర్నటి నర్సింగ్ హోమ్ డా.మూర్తి 7 వేలు, టీచర్ మోహన్ సార్ 1000 రూపాయలు, ఏఎస్ఓ జోడాల వెంకటేశ్వరావు 500, మనోజ్ 500 తదితరులు సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో దేవోక్తి చారిటబుల్ ట్రస్ట్ టీమ్ సభ్యులు ప్రత్తిపాటి నాగరాజు, వేములూరి రాజు, ప్రభాస్ లు పాల్గొన్నారు..ప్రత్తిపాటి నాగరాజు మాట్లాడుతూ ఆర్థిక సహాయం అందించిన దాతలకు ప్రత్యేకమైన ధన్యవాదములు తెలియజేసారు. కుత్రిమ అవయవాలు కావలిసిన వారు తమ సంస్థ ను సంప్రదించవలెనని చెప్పారు. 9391089381 నంబర్ ని సంప్రదించిన ఉచితముగా కృత్రిమ అవయవాలు అందిస్తామని తెలియజేశారు.

# వైభవంగా చెముడులంక గ్రామదేవత జాతర, తీర్థమహోత్సవం



**ఆలమూరు, పెన్ పవర్, డిసెంబర్ 04:** ఆలమూరు మండలం చెముడులంక జాతీయ రహదారి చెంతన వేంచేసి ఉన్న గ్రామ దేవత శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి జాతర, తీర్థ మహోత్సవాలు ఎంతో వైభవంగా జరిగాయి. ఈ ఏడాది జాతర చాలా వినోత్నంగా నిర్వహించారు. ప్రతిఏటా రాత్రి 9 గంటలకు ప్రారంభమై తెల్లవారే వరకు ఈ జాతర సాగేది. ఇలా చేయడం వల్ల రాత్రి సమయంలో శాంతిభద్రతల సమస్య తలెత్తి పోలీసులకు కూడా తలకి మించిన భారంగా మారుతుంది. మద్యం సేవించిన యువకులు వేరే ప్రాంతాలనుంచి ఈ జాతర్లో చొరబడి అల్లర్లు సృష్టించడం తో గతేడాది పోలీసులు లాఠీ చార్జ్ కూడా చేశారు. అలాగే రాత్రంతా ఈ ఉత్సవాలు నిర్వహించడం ఆలయ కమిటీ వార్కి కష్టంగా మారింది. అంతేకాక అర్థరాత్రి సమయంలో గ్రామంలో జాతర తిరుగుతుంటే బయటకు వచ్చి చూసేవాళు కూడా అంతగా ఉండుటలేదు. ఈ నేపథ్యంలో ఆలయ కమిటీ వారు బుధవారం మధ్యాహ్నమే జాతర ప్రారంభించి రాత్రి పది గంటలకు ముగించారు. గరగ నృత్యాలు, డప్పు వాయిద్యాలు, పలు సాంస్కృతిక కార్యక్రమాల మధ్య ఈ జాతర ఎంతో వైభవంగా జరిగింది. అనంతరం శ్రీ కృష్ణ దేవరాయ కళ్యాణ మండపం వద్ద నిర్వహించిన బాణా సంచా కాల్పులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అలాగే గురువారం అమ్మవారి తీర్థ మహోత్సవం కన్నులపండువగా జరిగింది. పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కుబడులు తీర్చుకున్నారు. అమ్మవారిని రావులపాలెం రూరల్ సీఐ సిహెచ్ విద్యాసాగర్,స్థానిక ఎస్సై జి నరేష్ లు దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామివారి క్షేత్రంలో భక్తి సందడి



**దూరదూరాల నుంచి భక్తుల రద్దీ..వైభవంగా సేవలు**

**ఆత్రేయపురం పెన్ పవర్ డిసెంబర్4:** కోనసీమలోని ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రం వాడపల్లి తిరుమలలో భక్తుల రద్దీ రోజురోజుకు పెరుగుతోంది. ఏడువారాల ప్రత్యేక ప్రతిక్షణాలతో నిర్వహిస్తున్న శ్రీ వెంకటేశ్వర స్వామివారి దర్శనం కోసం తెలుగు రాష్ట్రాలతోపాటు ఇతర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు.

గురువారం ఉదయం ఆలయ సన్నిధిలో మేలుకొలుపు సేవ, సుప్రభాత సేవ, అలంకరణోత్సవం ఆలయ అర్చకులు అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం వసంత మండపంలో అష్టోత్తర శతనామ పూజలు, ఇచ్చు కళ్యాణం నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ప్రసాదాలు స్వీకరించారు. ఆలయంలో నిత్య అన్నదాన పథకానికి భక్తులు విరాళాలు అందజేస్తున్నారు. కొత్తపల్లె గ్రామానికి చెందిన మద్దాల వెంకట మురళి, గోపాలకృష్ణ, నాగదుర్గ వేణి కుటుంబ సభ్యులు 25,116 విరాళం అందించగా, తణుకు పట్టణానికి చెందిన జొన్నలగడ్డ శ్రీ రామచంద్రమూర్తి, బాల త్రిపురసుందరి కుటుంబ సభ్యులు 25,001 విరాళం అందజేశారు.

విరాళం అందజేసిన వారికి అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వచనాలు అందించగా, ఆలయాధికారి స్వామివారి పవిత్ర చిత్రపటాలను బహుకరించారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో వన్ స్టాప్ సెంటర్ కి ఎమ్మెల్యే వాసు శంకుస్థాపన



**రాజమహేంద్రవరం , పెన్ పవర్, డిసెంబర్ 4:** మహిళపై దాడులను అరికట్టి వారికి భరోసా కల్పించడానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. మహిళల రక్షణ కోసం సమాజం బాధ్యత కావాలని ఆయన పిలుపు నిచ్చారు. స్థానిక ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ప్రాంగణంలో వన్ స్టాప్ సెంటర్ భవన నిర్మాణానికి గురువారం ఆయన శంఖుస్థాపన చేసారు. రూ. 60 లక్షల కేంద్ర ప్రభుత్వ నిధులతో నిర్మించనున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసు మాట్లాడుతూ మహిళలపై జరిగే శారీరక, మానసిక, లైంగిక, ఆర్థిక హింసను అరికట్టి, బాధిత మహిళలకు వైద్య , పోలీసు , న్యాయ సహాయం, కౌన్సిలింగ్ తో పాటు తాత్కాలిక ఆశ్రయం కల్పించడానికి ఈ కేంద్రం ఉద్దేశించినట్లు తెలిపారు. ఈ కేంద్రం ద్వారా 181హెల్ప్ లైన్ 24గంటలూ అన్ని సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. శాంతిభద్రతల విషయంలో తగు చర్యలు చేపట్టామని, వన్ స్టాప్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు. త్వరిత గతిన భవన నిర్మాణం పూర్తిచేసేలా సంబంధిత శాఖల నాణ్యత ప్రమాణాలతో అధికారులు పని చేయాలని ఎమ్మెల్యే వాసు అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక పెద్దలు, నగర పాలక సంస్థ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దోభి ఖానాల ఆధునీకరణ పనులకు శంకుస్థాపన ఎమ్మెల్యే గోరంట్ల శంకుస్థాపన



**రాజమహేంద్రవరం, పెన్ పవర్ డిసెంబర్ 4**

అత్యాధునిక విధానాలతో దోబీ ఖాణాలు నిర్మించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. గురువారం 16వ డివిజన్ గౌతమీ దోబీ ఖానా నందు రూ.17.70 లక్షల రూపాయలతో వాటర్ ట్యాంక్ స్టెర్ కేసు, బోరు ఇతర ఆధునీకరణ పనులు చేసేందుకు ఎమ్మెల్యే గోరంట్ల శంకుస్థాపన చేశారు. ఆ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ, పైప్ లైన్ పాడై ఇబ్బందులు పడుతున్నారని, ఆధునీకరణ పనులు చేసేందుకు నిధులు మంజూరయ్యాయన్నారు. నూతన బోరు ఏర్పాటు చేయాలని, పైప్ లైన్ మొత్తాన్ని పూర్తిగా మార్చివేయాలని, మరికొన్ని నిధులు కేటాయించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వం దృష్టికి రజకుల సమస్యలను తీసుకువెళ్లి ప్రత్యేక కాలనీ ఏర్పాటు చేసేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ వాసిరెడ్డి రాంబాబు, శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్ దాలిపర్తి వేమన, రజక సంఘం అధ్యక్షులు బొమ్మ దేవర శ్రీనివాస్, అంతర్వేది ప్రభాకర్ రావు, వుల్లూరి వెంకటేశ్వరరావు, నందమూరి శ్రీనివాస్, కోటి, ఏడాకుల వెంకటేశ్వరరావు, కుంచె హనుమంతరావు, చలమూరి సత్యనారాయణ, శీలం గోవిందు, పల్లి సాయి, సింగవరపు సత్యనారాయణ, అడపా వరప్రసాద్, కొమ్మన శ్రీనివాస్, సుబ్బాయమ్మ, వాసుపల్లి అనంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సాయం అడిగితే కాదనకుండా ఇచ్చే వ్యక్తి కంబాల...

- పేదవారికి కష్టమనిపిచ్చిన చోట కంబాల ఆర్థిక సహాయం..
- మూడు నియోజకవర్గంలో మారమవుతున్న కంబాల పేరు..



**కోరుకొండ, పెన్ పవర్, డిసెంబర్ 4:** సహాయమడిగితే కొందరు దూరంగా ఉంటారు అటువంటిది గోకవరం గ్రామానికి చెందిన రామసేన అధ్యక్షులు, బిజెపి నాయకులు కంబాల శ్రీనివాసరావు సహాయం చేయడానికి ముందుంటారు. రాజానగరం నియోజకవర్గ జగ్గంపేట నియోజకవర్గం రంపచోడవరం నియోజకవర్గం లో పేద ప్రజలకు అవసరాలు కొరకు ఆయన దగ్గరికి వెళితే కాదనకుండా సహాయం చేసే వ్యక్తి కంబాల శ్రీనివాసరావు అవసరాన్ని బట్టి ప్రజలకు దేవాలయాలకు నిర్మాణాలకు లక్షలలో వేళల్లో సహాయం చేస్తున్నారు. హిందూ దేవాలయాల కోసం ఆయన ఎన్నో దేవాలయాలకు లక్షల్లో విరాళాలు ఇవ్వడం ఆయన ఒక రాజకీయ పార్టీకి సంబంధించిన వ్యక్తి కాకుండా ఒక మంచి మనసున్న వ్యక్తిగా ఆయన మంచితననికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. ఒక రాజకీయ పార్టీ కాకుండా అన్ని రకాల రాజకీయ పార్టీ నాయకులు ఆయన సేవలు వినియోగించుకుంటున్నారు. ఒకప్పుడు కంబాల శ్రీనివాసరావు ఒక గోకవరానికే పరిమితమైన నాయకుడిగా ఉండేవారు ఇప్పుడు మూడు నియోజకవర్గ ప్రజలు ఆయనను దేవుడిలా ప్రార్థిస్తున్నారు. ఆపదలో ఉన్నవారికి నేనున్నానంటూ ముందుకు వచ్చి లక్షలలో సాయం చేస్తూ మంచి పేరు సంపాదించుకున్నారు. అటువంటి రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావుకు భారతీయ జనతా పార్టీలో అధిష్టానం ఆయన సేవలను గుర్తించి మరిన్ని ఉన్నత పదవులు సాధించి పార్టీని బలోపేతం చేసే దిశగా ముందుకు సాగుతున్నారని ప్రజల అభిప్రాయపడుతున్నారు. రానున్న రోజుల్లో కంబాల శ్రీనివాసరావు వల్లే పార్టీ బలోపేతం జరుగుతుందని ప్రజల అభిప్రాయపడుతున్నారు.

# నూతన డిడిఓ కార్యాలయం ప్రారంభం

★ ఏజెన్సీ ప్రజలకు పరిపాలన సౌలభ్యం



**చింతూరు, పెన్ పవర్ డిసెంబర్ 04:** ఏజెన్సీ విలీన మండలాల్లో పరిపాలనా సేవలను మరింత సులభతరం చేస్తూ, చింతూరు డివిజన్ అభివృద్ధికి దోహదపడే విధంగా నిర్మించిన నూతన డివిజనల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ (డిడిఓ) కార్యాలయ భవనం గురువారం లాంఛనంగా ప్రారంభమైంది. ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో కొత్త భవనాన్ని ప్రార్థనలు, పూజా కార్యక్రమాల మధ్య ప్రారంభించారు. అధికారులు మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంత అభివృద్ధి కార్యక్రమాలకు సమన్వయ కేంద్రంగా, ప్రభుత్వ పథకాల అమలుకు మార్గదర్శిగా ఈ కార్యాలయం పనిచేస్తుందని తెలిపారు. ప్రజలు డిడిఓ కార్యాలయాన్ని సద్వినియోగం చేసుకుని పరిపాలనా సేవలను సులభంగా పొందాలని అధికారులు సూచించారు. కార్యక్రమంలో డిడిఓ విజయ్ కుమార్, ప్రజా ప్రతినిధులు సర్పంచ్ కారం కన్నారావు, జడ్పీటీసీ చిచ్చడి మురళి, ఎంపీపీ సవలం అమల, వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు, టిడిపి మండల అధ్యక్షులు ఎండి జమాల్ ఖాన్, మాజీ మండలాధ్యక్షులు ఇల్లా చిన్నారెడ్డి, జనసేన అధ్యక్షులు మడివి రాజు, తీగల రవి, ప్రధాన కార్యదర్శి బేడే సతీష్, వీరమహిళ కవిత, సతీష్, బాబు, బీజేపీ అధ్యక్షులు బట్ట లక్ష్మణ్ రాజు, సాల్మన్ రాజు, విలీన నాలుగు మండలాల ఎంపీడీవోలు, వివిధ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## పంట కాలువగట్లు పరిశుభ్రతకు చర్యలు



**ఆలమూరు, పెన్ పవర్, డిసెంబర్ 04:** మండలంలోని చింతలూరు గ్రామంలో దుర్గమ్మ ఆలయం వద్ద నుండి కాలనీని ఆనుకుని ఉన్న పంట కాలువగట్లు పరిశుభ్రతకు చింతలూరు నీటి సంఘం అధ్యక్షులు గారపాటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం చర్యలు చేపట్టారు. గన్ని నారాయణరావు సూర్యలక్ష్మి దంపతుల సహకారంతో గ్రామ ప్రజల ద్వారా సేకరించిన నిధులతో భారీ ప్రోక్లైన్ ఏర్పాటుచేసి పంట కాలువలోని గుర్రపు డెక్క, తూడు, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ రాబోయే కాలంలో స్థానిక ప్రజలు గృహ ఉపకారణ ద్వారా వచ్చే చెత్తను పంట కాలవలో వేయకుండా డస్ట్ బిన్లను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ నూకాంబికా ట్రస్టు బోర్డు చైర్మన్ వైట్ల శేషుబాబు, గన్ని చిన్నబ్బు, చుండ్రు అమ్మన్న చౌదరి, గన్ని వీరేంద్ర,మార్గాని ఏసు తదితరులు పాల్గొన్నారు

## భక్తిశ్రద్ధలతో చండీహోమం



**పెద్దాపురం, పెన్ పవర్, డిసెంబర్ 4 :** భక్తుల పాలిట కొంగు బంగారంలా విరాజిల్లుతున్న పెద్దాపురం పట్టణంలో కొలువై ఉన్న మరిడమ్మ అమ్మవారి దేవస్థానంలో మార్గశిర మాస శుద్ధ పౌర్ణమి తిథి పురస్కరించుకుని గురువారం చండీహోమం అత్యంత వైభవంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాలు నడుమ అమ్మవారికి ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అమ్మవారి స్వరూపాల్లో చండీ ఒకటని, లోక కళ్యాణార్థం, విశేష కార్యసిద్ధి కోసం సకల చరాచర జగత్ సృష్టికి, స్థితికి, లయకు మూలకారణమైన జగన్మాతను ఆరాధించడం అనాదిగా వస్తోందని, ఏడు వందల మంత్రాలతో కూడిన చండీ సప్తశతిని పారాయణ చేసి, హోమం నిర్వహించడమే చండీ హోమమని పండితులు ఈ సందర్భంగా హోమం విశిష్టత గురించి వివరించారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ గావించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అసిస్టెంట్ కమీషనర్ కె. విజయలక్ష్మి, ఆలయ సిబ్బంది ఎస్. వెంకట రమణ, వేద పండితులు ఇంద్రగంటి ప్రసాద్ శర్మ, నాగదేవర వెంకటశాస్త్రి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## వెదురు సాగుకు ప్రభుత్వ ప్రోత్సాహం




**పెద్దాపురం, పెన్ పవర్, డిసెంబర్ 4 :** వెదురును ప్రధాన పంటగా గాని, చుట్టూ రక్షణ పంటగా గాని వేసుకొంటే తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు పొందవచ్చని తూర్పుగోదావరి జిల్లా ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్, ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ చల్లా వెంకట నరసింహారావు అన్నారు. మండల పరిధిలోని వాలుతిమ్మాపురం గ్రామంలో రైతు సేవా కేంద్రంలో గురువారం నిర్వహించిన రైతు అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వెదురు పంట వేసిన రెండు సంవత్సరాల వరకు అంతర పంటలుగా అల్లం, పసుపు, అశ్వగంధ వంటి ఔషధ మొక్కలు వేసుకొని అదనపు ఆదాయం పొందవచ్చాన్నారు. వెదురు పంట సరుగుడు పంట కంటే లాభదాయకంతో పాటు మార్కెటింగ్ అవకాశాలు కూడా ఎక్కువని తెలిపారు. వెదురులో చీడపీడలు తక్కువని సస్యరక్షణ వ్యయం ఉండదని తెలిపారు. మండల ఉద్యాన శాఖాధికారిణి కె. సత్య శైలజ మాట్లాడుతూ వెదురు సాగు చేసుకొనే రైతులకు మొక్కకు రూ. 150 వంతున హెక్టారుకు రూ. 60 వేలు చొప్పున ఉద్యాన శాఖ రాయితీ ఇస్తుందని తెలిపారు. అనంతరం మామిడి, జీడిమామిడి తోటల్లో పూత, కాయదశలో, పంట అనంతరం చేయవలసిన సస్యరక్షణ, సమగ్ర ఎరువుల యాజమాన్యం, కొమ్మల కత్తిరింపు, తదితర అంశాల గురించి వివరించారు. అనంతరం క్షేత్ర సందర్శనలో భాగంగా వెదురు, మామిడి, జీడిమామిడి తోటలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వీహెచ్ఏ పద్మినీకుమారి, గ్రామ పెద్దలు సైనం సాల్మన్ రాజు, అభ్యుదయ రైతులు పెంకే సత్యనారాయణ, వెంకటసాయి, తదితరులు పాల్గొన్నారు.

## డీడీవో కార్యాలయాల ఏర్పాటుతో పీఆర్ వ్యవస్థ బలోపేతం



**పెద్దాపురం, పెన్ పవర్, డిసెంబర్ 4 :** డీడీవో కార్యాలయాల ఏర్పాటుతో పంచాయతీ రాజ్ వ్యవస్థ మరింత బలోపేతమవుతుందని డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) అన్నారు. రాష్ట్రంలో 77 డీడీవో కార్యాలయాలను చిత్తూరు నుంచి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ వర్చువల్ విధానంలో గురువారం ప్రారంభించారు. పెద్దాపురం పట్టణ పరిధిలోని స్థానిక రామారావు పేటలోని ఏర్పాటుచేసిన పెద్దాపురం డివిజన్ అభివృద్ధి అధికారి కార్యాలయం శిలాఫలకాన్ని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా తుమ్మల బాబు మాట్లాడుతూ

డివిజినల్ డెవలప్ మెంట్ కార్యాలయాలు ప్రారంభం కావడం శుభ పరిణామమని, వ్యవస్థలు ఎంత బలంగా ఉంటే అభివృద్ధి అంత బాగా పరుగులు తీస్తుందని ఈ కార్యాలయాల ద్వారా మరింత ప్రగతికి వీలుంటుందని అన్నారు. రాష్ట్రంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలను ఒకే గూటి కిందకు తీసుకొచ్చి పీఆర్ వ్యవస్థను కూటమి ప్రభుత్వం బలోపేతం చేసిందని అన్నారు. ప్రజలకు ప్రభుత్వ పథకాలు అమలు చేయడంలో నిర్లక్ష్యానికి తావు లేకుండా విధులు నిర్వహించాలని అధికారులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డ్వామా పీడీ అడపా వెంకటలక్ష్మి, పెద్దాపురం డీఎల్డీవో మద్దిపట్ల శ్యామల, ఆర్డీవో కట్రెడ్డి శ్రీరమణి, తహసీల్దార్ సిహెచ్ వెంకటలక్ష్మి, ఎంపీడీవోలు కె.వి. సూర్యనారాయణ, కరక హిమమహేశ్వరి, డిప్యూటీ ఎంపీడీవో జి. శేఖర్ రెడ్డి, డీఎల్పీవో ఎం. బాలామణి, పెద్దాపురం మున్సిపల్ మాజీ చైర్మన్ రాజా సూరిబాబురాజు, కూటమి నాయకులు మొయిళ్ళ కృష్ణమూర్తి, కందుల విశ్వేశ్వరరావు, సింగన అరవిందకుమార్, నూనె రామారావు, బడుగు శ్రీకాంత్, అడబాల కుమారస్వామి, కంటే జగదీష్ మోహన్, పంచాయతీ, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశంలో మద్యం తాగిన వారిపై కేసు నమోదు



**జగ్గంపేట, పెన్ పవర్, డిసెంబర్ 4:** జగ్గంపేటలో బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తున్న పలువురిని అదుపులోకి తీసుకుని కేసులు నమోదు చేశారు. జగ్గంపేట– గోకవరం రోడ్డులోని పోలవరం కాలువ, డిగ్రీ కళాశాల సమీపంలో బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తున్న వ్యక్తులపై ఎస్సై రఘునాథరావు తన సిబ్బందితో గురువారం రాత్రి దాడులు నిర్వహించారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే ఉపేక్షించేది లేదని కేసులు నమోదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ రఘునాధరావు హెచ్చరించారు.

## రామచంద్రపురం డిడిఓ కార్యాలయాన్ని వర్చువల్‌గా ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

**రామచంద్రపురం, పెన్ పవర్ డిసెంబర్ 4:** రామచంద్రపురం నియోజకవర్గ పరిధిలోని రామచంద్రపురం మండలం – ద్రాక్షారామ గ్రామపంచాయతీ వెనుక భాగంలో ఏర్పాటు చేసిన డివిజనల్ అభివృద్ధి అధికారి (డిడిఓ) కార్యాలయాన్ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ వర్చువల్‌గా ప్రారంభించారు. డిడిఓ అధికారిణి వి. విజయలక్ష్మి ఆధ్వర్యంలో ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ తాజా డివిజనల్ స్థాయి కార్యాలయంలో డి ఎల్ పి ఓఓ, ఏపిడి ఓ, డ్వామా శాఖలు కూడా అందుబాటులోకి వచ్చాయి. దీంతో ముమ్ముందు ఈ డివిజన్ పరిధిలోని మండపేట మున్సిపాలిటీ, మండపేట మండలం, కపిలేశ్వరపురం మండలం, రాయవరం మండలం, రామచంద్రపురం మున్సిపాలిటీ, రామచంద్రపురం మండలం, కె. గంగవరం మండలయిమొత్తం ఐదు మండలాలకు పరిపాలనాపరంగా ఈ కేంద్రం సేవలు అందించనుంది. కార్యక్రమం గౌరవ కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆదేశాల మేరకు నిర్వహించబడింది. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, జనసేన ఇన్‌చార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్, మండలాల ఎంపీడీవోలు, డిప్యూటీ ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ఎంపీపీ అంబటి భవాని, ద్రాక్షారామ సర్పంచ్ కొత్తపల్లి అరుణ, పాలకవర్గ సభ్యులు, ఏఎంసి చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, మండల వైస్ ఎంపీపీ శాఖా బాబి, రాష్ట్ర నాటకాలు డైరెక్టర్ వెంకీ అన్నపూర్ణ, కూటమి నాయకులు, కార్యకర్తలు, నామినేటెడ్ పదవిదారులు, సచివాలయ–పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమం విజయ వంతంగా సాగేందుకు ద్రాక్షారామ ఎస్ఐ లక్ష్మణ్ నేతృత్వంలో పోలీసులు భద్రతా ఏర్పాట్లు చేపట్టారు.



## కట్టుంగలో ఆంజనేయస్వామి ఆలయంలో దొంగతనం వెండి భరణాలు-బంగారు వస్తువులు మాయం



**ఆత్రేయపురం పెన్ పవర్ డిసెంబర్4:** ఆత్రేయపురం మండలం కట్టుంగ గ్రామంలోని శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో దొంగతనం చోటుచేసుకుంది. దివి 02-12-2025 తేదీ రాత్రి గుర్తు తెలియని దుండగులు ఆలయ తలుపులు బద్దలకొట్టి లోపలికి ప్రవేశించారు. అనంతరం స్వామివారి ఆలయంలోని వెండి భరణాలు, బంగారు వస్తువులు దొంగిలించి పరారయ్యారు.

ఈ విషయాన్ని ఆలయ కమిటీ సభ్యులు గుర్తించి ఆత్రేయపురం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సమాచారం అందుకున్న ఎస్పైఎస్. రాము,అక్కడికి చేరుకొని సంఘటన స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.గ్రామస్తులు ఆలయంలో జరిగిన ఈ దొంగతనంతో ఆగ్రహం వ్యక్తం చేస్తూ నిందితులను వీలైనంత త్వరగా పట్టుకోవాలని కోరుతున్నారు.

## దూబచర్లలో పాడే మోసిన ఎమ్మెల్యే మద్దిపాటి



**గోపాలపురం, పెన్ పవర్, డిసెంబర్ 4.** గోపాలపురం శాసనసభ్యులు మద్దిపాటి వెంకట్రాజు నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలు పంచుకుంటున్నారు అనడంలో ఎటువంటి సందేహం లేదు. ఎవరికి ఏ ఇబ్బంది కలిగిన తానున్నానంటూ వారి వద్దకు వెళ్లి ఓదార్చి భరోసా ఇస్తున్నారు. నియోజకవర్గంలోని నల్లజర్ల మండలం దూబచర్ల గ్రామ టిడిపి అధ్యక్షులు, స్వచ్ఛ ఆంధ్ర మిషన్ డైరెక్టర్ కూచిపూడి ఉదయ భాస్కర రావు మాతృమూర్తి పుష్పావతి మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఉదయాన్నే ఆ గ్రామం చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. తరువాత ఆమె అంతిమయాత్రలో పాల్గొని పాడే మోసి తన అభిమానాన్ని చాటుకున్నారు.

## డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని వర్చువల్‌గా ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి

కార్యక్రమంలో పాల్గొన్న యువ నాయకుడు బండారు సంజీవ్



**కొత్తపేట, పెన్ పవర్, డిసెంబర్4:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా కొత్తపేటలో జిల్లా ప్రజాపరిషత్ సాధారణ నిధులు రూ.22 లక్షలతో నిర్మించిన డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ గురువారం వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు బండారు సంజీవ్, కొత్తపేట జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండారు సంజీవ్ మాట్లాడుతూ, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వర్చువల్‌గా కార్యాలయం ఆవిష్కరణ జరగడం ఎంతో సంతోషకరమన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అభివృద్ధి పనులు వేగంగా పురోగమిస్తున్నాయని పేర్కొన్నారు.ం

## ఓటర్ జాబితాలో మార్పులు చేర్పులు చెయ్యాలి. సాయి ప్రసాద్



**గోపాలపురం, పెన్ పవర్, డిసెంబర్ 4.**

ఓటరు జాబితాలో మార్పులు చేర్పులకు సంబంధించిన పనులను సత్వరం పూర్తి చేయాలని స్థానిక తహసీల్దార్ సాయి ప్రసాద్ అధికారులను ఆదేశించారు. ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం కు సంబంధించి స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సాయి ప్రసాద్ మాట్లాడుతూ ఒకే ఇంట్లో ఉండే పెద్దలు పిల్లలు కు సంబంధించిన అందరూ ఓట్లు ఒకే చోట ఉండేలా చూడాలన్నారు. 2002 ఓటరు జాబితాతో పోల్చి మార్పులు చేర్పులు చేయాలన్నారు. గతంలో పెద్దలు పేర్లు ఒకచోట పిల్లల పేర్లు మరొకచోట ఉన్నాయని ప్రస్తుతం వాటన్నింటిని ఒకే చోట చేర్చాలని బిఎల్ఓ లకు సూచించారు. ఈ సవరణలను ఈ నెల 11వ తేదీ లోపు పూర్తి చేయాలని కోరారు. ఈ సమావేశంలో సూపర్వైజర్లు, ఎన్నికల సీనియర్ సహాయకులు నల్ల రాజు, ఏఎస్ఓ జోడాల వెంకట్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District-533003
Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com

## రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు, స్థానిక ఎమ్మెల్యే పల్లాకు స్టీల్ టీ ఎన్ టి యుసి సభ్యులు వినతి పత్రం అందజేత




**గాజువాక పెన్ పవర్, డిసెంబర్ 04**
సెయిల్ లో విలీనం చేయాలని కోరుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మికులకు నిర్వాసితులకు న్యాయం చేయాలని దృఢ సంకల్పంతో మీ నాయకత్వంలో కేంద్రమరియు రాష్ట్ర కూటమి ప్రభుత్వం సుమారు 14 వేల కోట్ల రూపాయలు ప్యాకేజీని విశాఖ ఉక్కు కు కేటాయించి ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ దిగువ ఉన్న సమస్యలను మీ దృష్టికి తీసుకొస్తున్నాము
ఉక్కు ఉద్యోగులకు ప్రొడక్షన్ ఆధారిత జీతాలు ఇస్తానన్నడం కార్మికుల హక్కులకు చట్టాలకు వ్యతిరేకం దీన్ని పరిశీలించి మాకు తగు న్యాయం చేయాలని కోరుతున్నాం విశాఖ స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి భూములు ఇల్లు త్యాగాలు చేసిన నిర్వాసితులు ఉపాధి పొందుతూ అన్యాయంగా తొలగించబడ్డారు నిర్వాసితులను కార్మికులను తక్షణమే జాయిన్ చేసుకోవాలని మరియు వారి ఆధార్ కార్డు బ్లాక్ చేయాలని కోరుతున్నాం ఉక్కు ఉద్యోగులకు పెండింగ్లో ఉన్న జీతాలు తక్షణమే చెల్లించి రాబోవు పండగలకు కుటుంబాలలో వెలుగును నింపాలని కోరారు. సమస్యలపై రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ,గాజువాక శాసన సభ్యుడు పల్లా శ్రీనివాస్ రావు సానుకూలంగా స్పందిస్తూ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గాజువాక సమన్వయ కర్త ప్రసాదుల శ్రీనువాసరావు స్టీల్ టి ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి నమ్మి సింహాద్రి గుమ్మడి నరేంద్ర కుమార్ గాజువాక టి ఎన్ టి యు సి అధ్యక్షుడు అంజిబాబు ప్రధానకార్యదర్శి కోన సోమినాయుడు, బడే చిన్నారావు, కొల్లి శివ నాగేశ్వరరావు, తురుబిల్లి శ్రీను, గండేపల్లి రాము ,ఎస్ వి అప్పలరాజు, పల్లా మనోజ్ ,జి కుటుంబరావు కాంట్రాక్టు యూనియన్ నాయుకుడు కోన రాజు తదితరులు పాల్గొన్నారు.

## వారపు సంతలో వాహనదారులకు ఎస్ఐ కౌన్సెలింగ్



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, డిసెంబర్ 4:**జీకే వీధి మండల కేంద్రంలోని వారపు సంతలో లైసెన్స్,ఆర్ సి బుక్, ఇన్స్యూరెన్స్ మరియు హెల్మెట్ లేకుండా వాహనాలు నడుపుతున్న వాహనదారులకు గూడెం కొత్త వీధి ఎస్సై సురేష్ కౌన్సెలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై సురేష్ మాట్లాడుతూ లైసెన్స్ లేకుండా వాహనం నడపడం చట్టపరంగా నేరమని, దీనికి రూ.5,000 వరకు జరిమానా విధించబడుతుందని తెలిపారు.ప్రమాదాల సమయంలో చెల్లుబాటు అయ్యే పత్రాలు లేని వాహనదారులు తీవ్రమైన పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.మైనర్లు వాహనాలు నడిపినట్లయితే, వారితో పాటు వాహన యజమానికి కూడా జరిమానాలు, కేసులు నమోదయ్యే అవకాశం ఉందని చెప్పారు.పత్రాలు లేని వాహనాలను సీజ్ చేస్తామని స్పష్టం చేశారు.

## పంచాయతీ రాజ్ సేవలకు నూతన వేగం

- విశాఖపట్టణం భీమిలి కేంద్రాలుగా రెండు డీడీవో కార్యాలయాలు ప్రారంభం
- దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, డిసెంబర్ 04:** రాష్ట్ర పంచాయతీ రాజ్ %ಡ% గ్రామీణాభివృద్ధి శాఖ చేపట్టిన పరిపాలనా సంస్కరణల్లో భాగంగా ప్రజలకు మరింత చేరువగా సేవలు అందించేందుకు విశాఖపట్టణం అర్బన్ మరి యు భీమిలి ప్రాంతాల్లో రెండు కొత్త డివిజన్ డెవలప్మెంట్ ఆఫీసర్ (డీడీవో) కార్యాలయాలు ప్రారంభమయ్యాయి. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్తూరు నుంచి వర్చువల్గా రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన 77 డీడీవో కార్యాలయాలను గురువారం లాంఛనంగా ఆవిష్కరించారు.సూర్యాభాగ్ జోన్-4 జీవీఎంసీ కార్యాలయం తొలి అంతస్తులో ఏర్పాటు చేసిన విశాఖపట్టణం అర్బన్ డీడీవో కార్యాలయాన్ని దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ సంయుక్తంగా రిబ్బన్ కత్తిరిం చి ప్రారంభించారు.
కార్యక్రమం అనంతరం మాట్లాడిన జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ,భీమిలి, విశాఖ అర్బన్ కేంద్రాలుగా కొత్త డీడీవో కార్యాలయాల ఏర్పాటు వలన పంచాయతీ రాజ్ వ్యవస్థ పరిపాలన మరింత చురుకుదనం సంతరించు కుంటుంది అని తెలిపారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం సహా అభివృద్ధి, సంక్షేమ కార్యక్ర మాల పర్యవేక్షణ మరింత బలపడుతుందని వివరించారు. కొత్త సంస్కరణల వలన పంచా యతీ రాజ్ విభాగంలో వేలాది మందికి పదోన్న తులు కలగడం ఉద్యోగుల్లో ఉత్సాహం పెంచిం దన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ ఉప ము ఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తీసుకున్న సంస్కరణలు పంచాయతీ రాజ్ విభాగాన్ని పూర్తిగా మార్చే స్థాయి లో ఉన్నాయని పేర్కొన్నారు. డీడీవో వ్యవస్థ వలన పది వేల మందికి పైగా ఉద్యో గులు పదోన్నతులు పొందడం చారిత్రక నిర్ణయ మన్నారు. ప్రజలకు మరింత సమీపంగా సేవలు అందించేందుకు ప్రభుత్వం సంకల్పంతో ముం దుకు సాగుతోందని, రాబోయే రోజుల్లో మరిన్ని సంస్కరణలు అమలు చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.
ఈ కార్యక్రమంలో జెడ్పీ డిప్యూటీ సీఈఓ రాజ్కుమార్, డీడీవో ఉషారాణి, పంచాయతీ రాజ్ ఎస్.ఈ. శ్రీనివాసరావు, ఈఈలు, డ్వామా ఏపీడీతో పాటు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## 87వ వార్డ్ పరిధిలో ముఖ్య మంత్రి సహాయానిది అందజేత.

- ముఖ్య అతిధులుగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్నాధం



**కూర్మన్నపాలెం: పెన్ పవర్, డిసెంబర్ 0 4**
గాజువాక నియోజకవర్గం 87వ వార్డ్ పరిధిలో గవరవీధి ప్రాంతానికి చెందిన కాండ్రేగుల శ్రీనివాసరావుకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి చెక్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి స్థానిక వార్డ్ కార్పొరేటర్ బొండా జగన్నాథం పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిధులు మాట్లాడుతూ నిరుపేదల ఆరోగ్యానికి భరోసాగా సిఎం సహాయనిది అండగా నిలుస్తుందని అందులో భాగంగా గత కొద్దిరోజుల క్రితం అనారోగ్యానికి గురై చికిత్స పొందిన కాండ్రేగుల శ్రీనివాసరావు కు 41048 రూపాయల చెక్కును అందజేయడం జరిగిందని. రాష్ట్ర అధ్యక్షుడు గాజువాక నియోజకవర్గం శాసనసభ్యులు పల్లా శ్రీనివాస్ రావు ప్రత్యేక శ్రద్ధతో సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసి ఆమోదం పొందేలా చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ బొట్టా ప్రకాష్, బెల్లంకొండ రాజన్ రాజు,ప్రగడ దానయ్య, కల్లేపల్లి శ్రీనివాస్ వర్మ,ఆనంద్ కుమార్, కడుపుట్ల శ్రీను, గండేపల్లి రాము తదితరులు పాల్గొన్నారు.

## యుటిఎఫ్ ముంచంగిపుట్టు మండల కార్యవర్గ ఎన్నిక ఏకగ్రీవం

యుటిఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులుగా సమరెడ్డి రాజు, సీసా గోపి

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, డిసెంబర్ 04.**యుటిఎఫ్ ముంచంగిపుట్టు మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులుగా సమరెడ్డి రాజు, సీసా గోపి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల కేంద్రంలో గల స్థానిక శారదా నికేతన్ పాఠశాలలో యుటిఎఫ్ మండల కౌన్సిల్ లో నూతన కార్యవర్గ ఎన్నికలు బుధవారం జరిగాయి. యుటిఎఫ్ ఎన్నికల్లో ఎన్నికల అధికారిగా అల్లూరి జిల్లా శాఖ కార్యదర్శులు పి.దేముడు, ఎన్నికల పరిశీలకులుగా ఎం ధర్మారావు వ్యవహరించారు. మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా సమరెడ్డి రాజు, సీసా గోపి మరొక్కమారు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ.. మండలంలో విద్య రంగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, ఉపాధ్యాయులతో స్నేహబంధాలతో మెలుగుతూ యుటిఎఫ్ బలోపేతనికి కృషి చేస్తామని అన్నారు. యుటిఎఫ్ మండల శాఖ ఎన్నికల్లో గౌరవ అధ్యక్షులుగా ఓ చిన్నయ్య, సహ అధ్యక్షులుగా సిహెచ్ త్రినాధం, కే. ముక్తమ్మ, కోశాధికారిగా ఏ. ధనుపతి, ఆడిట్ కమిటీ మెంబర్ గా జి సుబ్బారావు, కార్యదర్శులుగా పి. లింగన్న, ఎస్. క్రిష్ణ, ఎస్ జయరామ్, బి సురేష్, సిహెచ్ రఘుమణి, వి పద్మసేన్, కే కృష్ణ, మహిళా కమిటీ కన్వీనర్ గా ఏ. వెంకటేశ్వరి ఎన్నుకోబడ్డారు. జిల్లా కౌన్సిలర్స్ గా ఎం. ధర్మారావు, ఆర్. పుండరీ, ఏ. గాసన్న, బి. త్రినాథ్, కే సూర్యనారాయణ ఎన్నికయ్యారు.

## మండలంలో అన్ని పాఠశాలలలో మెగా పిటిఎం 3.0కొరకు ఏర్పాట్లు పూర్తి!




**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, డిసెంబర్ 5:**జీకే వీధి మండలంలోని అన్ని పాఠశాలల్లో బుధవారం జరగనున్న మెగా పిటిఎం 3.0కు సంబంధించిన ఏర్పాట్లు పూర్తి చేశారు. తల్లిదండ్రులకు స్వాగతం పలుకుతూ ప్రతి పాఠశాలా ప్రాంగణంలో స్వాగత తోరణాలు, అలంకరణలు ఏర్పాటు చేసి పాఠశాలలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు.విద్యార్థులు తమ సృజనాత్మకతను ప్రతిబింబిస్తూ రంగవల్లులు, కళాప్రదర్శనలు సిద్ధం చేశారు. ఇందులో భాగంగా జీకే వీధిలోని కేజీబీవీ పాఠశాలలో ఆరవ తరగతి విద్యార్థినులు ఏర్పాటు చేసిన "చిత్ర చట్రం" ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.మెగా పిటిఎం సందర్భంగా విద్యార్థుల ప్రగతి, పాఠశాల అభివృద్ధి, తల్లిదండ్రుల-ఉపాధ్యాయుల పరస్పర చర్చలకు విస్తృత ఏర్పాట్లు చేసినట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు.

# పత్రికా ప్రకటన

జిల్లా పోలీసు కార్యాలయం,
కాకినాడ.
తేది: 01.12.2025.
జగ్గంపేట పోలీస్ వారి ప్రభుత్వ ఖాళీ స్థలం సర్వే నెంబర్. 235/1 నందు షాపింగ్ కాంప్లెక్స్ అనగా రెండు అంతస్థులలో 22 షాప్లు తమ సొంత నిధులతో అభివృద్ధి నివృత్తి (డెవలప్మెంట్ రేషియో)లో నిర్మించుటకు బిల్డర్ల నుండి టెండర్లు ఆహ్వానించుట గూర్చి.
సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, కాకినాడ జిల్లా వారి ఆదేశానుసారం జగ్గంపేట గ్రామం ఆర్.టి.సి. కాంప్లెక్స్ ఎదురుగా ఉన్న పోలీస్ డిపార్ట్మెంట్ కు చెందిన ప్రభుత్వ ఖాళీ స్థలం సర్వే నెంబర్ 235/1 నందు ఉన్న 12 సెంట్లలో 2 అంతస్థులలో అనగా గ్రౌండు ఫ్లోర్ నందు 11 షాప్లు, 1వ ఫ్లోర్ నందు 11 షాప్లు (సుమారు 10 ఇ- 20 కొలతలతో) మొత్తం 22 షాప్లు తమ సొంత నిధులతో అన్ని ప్రభుత్వ శాఖల అనుమతులతో అభివృద్ధి నిష్పత్తి (డెవలప్మెంట్ రేషియో)లో నిర్మించుటకు గాను ఆసక్తి ఉన్న బిల్డర్ వద్ద నుండి టెండర్లు ఆహ్వానించుట కొరకు ఈయొక్క పత్రికా 1 ప్రకటన ప్రకటన జారీ చేయడమైనది.
ఆసక్తి ఉన్న బిల్డర్లు ఈ క్రింది నెంబర్ కు సంప్రదించి వారియొక్క సమ్మతిని కోటేషన్ల రూపంలో పొందువర్తి ఆర్.ఐ., వెల్ఫేర్ కాకినాడ వారి కార్యాలయమునకు ది.15.12.2025 లోపున అందచేసిన ఎడల, షీల్డ్ కవర్లను అందరి సమక్షంలో ఎప్పుడు తెరవబడుతుందో తెలియపరుస్తాము.
వివరములు కొరకు సంప్రదించవలసిన ఫోన్ నంబర్:
శ్రీ బి. వెంకటరావు, ఆర్.ఐ., వెల్ఫేర్, కాకినాడ: 9440796553.
కాకినాడ జిల్లా పోలీసు వారు ఒక ప్రకటన విడుదల చేసినారు

**ఫోన్ నంబర్:9440796553.**